సాక్షి నిజామాబాద్

బుధవారం । 8 । నవంబర్ । 2023



ఉత్సాహంగా స్పెల్‌బీ

సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ, మ్యాథ్స్ బీ పరీక్షలకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు.

- IIలో ▸



పరీక్షలు తప్పనిసరి..

మహిళల్లో క్యాన్సర్ నివారణకు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని జిల్లా జడ్జి కుంచాల సునీత సూచించారు.

- IIలో ▸

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం 31.4 /22.3

ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమవుతుంది. రాత్రి పొగ మంచు కురుస్తుంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశాలున్నాయి.

న్యూస్‌రీల్

జీజీహెచ్‌లో నవజాత శిశువు మృతి



ఖలీల్‌వాడి: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నవజాత శిశువు మృతి చెందింది. ఈ నెల 3న మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన తహద్దీన్‌బేగం ఆస్పత్రిలో అడ్మిట్ అయి మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువుకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని 4న పీడియాట్రిక్ సెక్షన్‌లోని ఐసీయూలో ఉంచారు. అయితే శిశువు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగితే సిబ్బంది బాగుందని చెప్పారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కాగా మంగళవారం ఉదయం 11 గంటలకు ఆస్పత్రి సిబ్బంది శిశువు మృతి చెందినట్లు చెప్పారు. శిశువు మృతికి గల కారణాలను వివరించలేదన్నారు. జీజీహెచ్‌లో ఆరు రోజుల్లో ముగ్గురు శిశువులు మృతి చెందినట్లు తెలిసింది.

నాటు తుపాకీ లభ్యం



ఖలీల్‌వాడి : నిజామాబాద్ నగరంలోని నిజాం కాలనీలో ఓ గోదాంలో పీడీఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు సమాచారం అందడంతో తనిఖీలకు వెళ్లిన పోలీసులకు నాటు తుపాకీ, కత్తులు దొరికాయి. దీంతో పోలీసులు విస్తుపోయారు. పీడీఎస్ బియ్యం, దొరికిన ఆయుధాలు స్వాధీనం చేసుకొని నగరంలోని మాలపల్లికి చెందిన మీర్ అంజాద్ బేగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అంజాద్ బేగ్ తండ్రి గతంలో వివిధ కేసుల్లో జైలు శిక్ష అనుభవించినట్లు పోలీసులు గుర్తించారు. కంట్రీ మేడ్ తుపాకులు ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ తనిఖీల్లో సౌత్ సీఐ వెంకటనారాయణ, ఆరో టౌన్ ఎస్సై రవీందర్ తనిఖీల్లో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షకీల్ మిల్లులో అవినీతిపై అధికారులు స్పందించాలి



ఖలీల్‌వాడి: బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు సంబంధించిన రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై అధికారులు స్పందించాలని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత అండదండలతో ఎమ్మెల్యే షకీల్ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేకు సంబంధించిన రైస్ మిల్లులో సుమారు రూ.150 కోట్ల అవినీతి జరిగిందని అంచనా ఉందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ మిల్లులో ఉన్న ధాన్యాన్ని ఇంకో రైస్ మిల్లుకు ట్రాన్స్‌ఫర్ చేశామని బూటకపు మాటలు చెబుతున్నారని ఆరోపించారు. మిల్లులో జరిగిన అవినీతిలో ఎమ్మెల్యే షకీల్ ప్రమేయం ఉన్నందున ఆధారాలతో సహా బోధన్ ఎన్నికల అధికారిని కలిసి షకీల్‌ను అనర్హుడిగా ప్రకటించాలని ఫిర్యాదు చేస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ తెలిపారు. నాయకులు కేశ వేణు, రామర్తి గోపి, సాయిలు, కైసర్, నరేంద్ర సింగ్, మహేందర్ పాల్గొన్నారు.

ప్రత్యర్థులు.. ప్రతివ్యూహాలు



- ఎప్పటికప్పుడు మారుతున్న సమీకరణాలు
- అందరి దృష్టి కామారెడ్డి పైనే..
- కేసీఆర్, రేవంత్‌లకు దీటైన పోటీదారుగా వెంకటరమణారెడ్డి
- నిజామాబాద్ అర్బన్‌లోనూ అంచనాలకు అందని పరిస్థితులు

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో పార్టీల అభ్యర్థులు అనూహ్యంగా తెరపైకి రావడంతో ఎప్పటికప్పుడు సమీకరణలు మారుతున్నాయి. దీంతోప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రత్యర్థుల బలాలను ప్రతి వ్యూహాలు పన్నుతున్నారు. కాంగ్రెస్, బీజేపీలు మూడు విడతల్లో అభ్యర్థులను ఖరారు చేశాయి. బీజేపీ విషయానికి వస్తే బాన్సువాడ, ఎల్లారెడ్డి, బోధన్, నిజామాబాద్ రూరల్ అభ్యర్థుల కోసం కార్యకర్తలు ఎదురు చూడాల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల ఖరారుకు సంబంధించి నిజామాబాద్ అర్బన్, జుక్కల్, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, నిజామాబాద్ రూరల్ అభ్యర్థుల కోసం రెండు, మూడు విడతల్లో ఉత్కంఠగా ఎదురు చూడాల్సి వచ్చింది. ప్రత్యర్థులను బట్టి తమకు ద్వి ముఖ పోటీ ఉంటుందా.. త్రిముఖ పోటీ ఉంటుందా అనే అంశాలను బేరీజు వేసుకుంటూ వచ్చారు. ప్రత్యర్థులు, వారి సామాజిక వర్గాలను బట్టి ఎప్పటికప్పుడు వ్యూహాలు మార్చుకుంటూ వస్తున్నారు.

■ కామారెడ్డిలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ స్వయంగా బరిలోకి దిగడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రభావం పడుతుందని పార్టీ శ్రేణులు భావించాయి. అనూహ్యంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వస్తుండడంతో రాష్ట్రం చూపు ఇటువైపు మళ్లింది. రేవంత్ రావడం కారణంగా షబ్బీర్‌అలీ నిజామాబాద్ అర్బన్‌కు వలస రావాల్సి వచ్చింది. రేవంత్ కామారెడ్డి రాకతో చుట్టుపక్కల నియోజకవర్గాల్లో తమకు లాభం కలుగుతుందని కాంగ్రెస్ అంచనాలు వేసుకుంటోంది. కాగా ఇక్కడే మరో ప్రత్యేకత నెలకొంది. బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి క్షేత్రస్థాయిలో తిరుగులేని పట్టు కలిగి ఉన్నారు. దీంతో ఇక్కడ కేసీఆర్, రేవంత్, వెంకటరమణారెడ్డి మధ్య త్రిముఖ పోరు హోరాహోరీగా జరుగనుంది. ముఖ్యంగా వెంకటరమణారెడ్డి స్థానికత అంశంతో ముందుకెళ్తున్నారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డాల్సిన ఆవశ్యకత నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కామారెడ్డిలో అంచనాలు అందని పరిస్థితి ఉండడం విశేషం. నిజామాబాద్ అర్బన్‌లో బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ, బీఆర్ఎస్ అభ్యర్థి గణేశ్‌గుప్తా హోరాహోరీ తలపడుతున్న నేపథ్యంలో షబ్బీర్ రాకతో మరింత వేడి పెరిగింది.

■ బాల్కొండలో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ప్రశాంత్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ, కాంగ్రెస్ అభ్యర్థి సునీల్‌రెడ్డి మధ్య త్రిముఖ పోరు నడుస్తోంది. ఇక్కడ ఎవరు ఎవరి ఓట్లు చీలుస్తారో ఎవరికి మేలు కలుగుతుందో అనేది అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఆర్మూర్‌లోనూ వినయ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి మధ్య త్రిముఖ పోటీ నడుస్తోంది. బోధన్‌లో మాత్రం సిట్టింగ్ బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు ఎదురుగాలి వీస్తుండడంతో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి దూకుడు ప్రదర్శిస్తున్నారు.

అంతుచిక్కని ఓటరు నాడి..

ఓటరు నాడి ఏవిధంగా ఉంటుందనే విషయమై అంతుచిక్కని పరిస్థితి నెలకొందని కొందరు అభ్యర్థులు పరేషాన్ అవుతున్నారు. బరిలోకి దిగుతున్న ప్రత్యర్థులు ఊహించిన వారు కాకుండా అనూహ్యంగా మారడంతో కొన్ని చోట్ల ప్రత్యేక వాతావరణం నెలకొంది. నిజామాబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా షబ్బీర్‌అలీ తెరపైకి రావడంతో ఒక్కసారిగా ఇక్కడ సమీకరణాలన్నీ తారుమారయ్యాయి. సిట్టింగ్ బీఆర్ఎస్ అభ్యర్థి గణేశ్ గుప్తాతో పాటు బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ సైతం చావోరేవో తేల్చుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. మైనారిటీ ఓట్లు అత్యధికంగా ఉండడంతో షబ్బీర్‌కు కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ స్థానం పూర్తిగా అర్బన్ ప్రాంతం కావడంతో పాటు గతంలో వివిధ ఎన్నికల్లో పోలింగ్ శాతం రాష్ట్ర సగటుకన్నా చాలా తక్కువగా నమోదు అవుతుండడంతో నాడి అంతుబట్టనివిధంగా ఉంది. దీంతో ఉత్కంఠ నెలకొంది.

హామీలను విస్మరించిన బీజేపీ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

- అర్బన్‌లో గణేశ్‌గుప్తా గెలుపు ఖాయం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ నాగారం : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ విభజన హామీలను విస్మరించిందని, గెలిచే ఆస్కారమే లేకుండా బీసీని సీఎం చేస్తామనడం గాలి మాటలేనని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మంగళవారం రాత్రి నగరంలోని తన నివాసంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంలో తెలంగాణ లేదని, కాంగ్రెస్ భారత్ జోడో నినాదంలోనూ తెలంగాణ ప్రస్తావన లేదని, తెలంగాణ బాగు పట్ల ఆలోచన లేని ఆ రెండు పార్టీలు మనకు అవసరమా అన్నది ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను అన్యాయంగా, అక్రమంగా ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. తెలంగాణ ఏర్పాటును బీజేపీ ఎప్పుడూ ఓర్చుకోలేదని అన్నారు. ప్రధాని మోదీ నుంచి ప్రతి ఒక్క బీజేపీ నాయకుడు తెలంగాణ గురించి అవహేళన చేస్తూ మాట్లాడారే తప్పా మన స్ఫూర్తిగా సహకారం అందించిన సందర్భం లేదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు వంటి రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం అమలు చేయలేదని గుర్తు చేశారు. అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. నిజామాబాద్ అర్బన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గణేశ్‌గుప్తా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడా లేని విధంగా బీసీ సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తుంటే ఏమీ చేయలేదని ప్రధాని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. షాదీ ముబారక్ తప్పా ముస్లింలకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదని నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యలపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీ విద్యార్థుల కోసం 200 పాఠశాలలు పెట్టిన సీఎం కేసీఆర్ అన్నారు. ఇందల్‌వాయి జెడ్పీటీసీ గడ్డం సుమనా రెడ్డి, మహిళా నాయకులు అపర్ణ, విశాలినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత కారు తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న అధికారులు

నిజామాబాద్‌నాగారం: ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కారును మంగళవారం నిజామాబాద్ నగరంలో ఎన్నికల కమిషన్ అధికారులు, పోలీసులు తనిఖీ చేశారు. కారులో నుంచి కవిత దిగి తనిఖీలకు సహకరించారు. కారును క్షుణ్ణంగా పరిశీలించారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు చేసుకోవాలి

- వీసీలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



వీసీలో పాల్గొన్న కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్

సుభాష్‌నగర్ : రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ నెల 18న సెకండ్ ర్యాండమైజేషన్ నిర్వహించాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలిస్తూ నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ యాదిరెడ్డి పాల్గొన్నారు.

నాలుగో రోజు 13 నామినేషన్లు

సుభాష్‌నగర్ : శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లా పరిధిలోని ఆరు నియోజకవర్గాలకు సంబంధించి మంగళవారం 13 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. నిజామాబాద్ రూరల్‌లో నలుగురు, అర్బన్‌లో ముగ్గురు, ఆర్మూర్, బోధన్, బాన్సువాడలో ఇద్దరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. ఆర్మూర్ సెగ్మెంట్ నుంచి చెరుకు ప్రేమ్‌కుమార్(ధర్మసమాజ్ పార్టీ), పి వినయ్‌కుమార్‌రెడ్డి(కాంగ్రెస్) నామినేషన్లు సమర్పించారు. బోధన్ నుంచి సయ్యద్ అస్గర్ (స్వతంత్ర), జునైద్ అహ్మద్ ఖలీల్ (స్వతంత్ర), బాన్సువాడ నుంచి నీరడి ఈశ్వర్(బీఎస్పీ), పరిగె(పోచారం) శ్రీనివాస్‌రెడ్డి(బీఆర్ఎస్) రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి రాగి అనిల్ (స్వతంత్ర), ఫజల్ కరీం (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర) నామినేషన్లు సమర్పించారు. నిజామాబాద్ రూరల్ నుంచి పి తిరుపతి రెడ్డి (స్వతంత్ర), బాజిరెడ్డి జగన్మోహన్ (స్వతంత్ర), కె సుభాష్ (ధర్మసమాజ్ పార్టీ), ఆర్ ప్రశాంత్ (ధర్మసమాజ్ పార్టీ) నామినేషన్లు అందజేశారు. బాల్కొండ నియోజకవర్గం నుంచి నామినేషన్లు దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు. కాగా బుధ, గురువారాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. దీంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద పకడ్బందీ బందోబస్తు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 37 నామినేషన్లు దాఖలయ్యాయి.

దొరలు, ప్రజలకు మధ్య ఎన్నికలు

- మాజీ మంత్రి, కాంగ్రెస్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ
- నగరంలో ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న షబ్బీర్ అలీ



మాజీ మంత్రి, అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీకి పూలాంగ్ వద్ద స్వాగతం పలుకుతున్న నాయకులు

ఖలీల్‌వాడి : దొరలకు, తెలంగాణ ప్రజలకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. ఆయనకు స్వాగతం పలుకుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్ నుంచి నెహ్రూపార్క్ వరకు కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నెహ్రూనగర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి లేదన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వక యువతను తాగుబోతులను చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత లిక్కర్ దందా చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. తెలంగాణలో మసీదులు కూల్చివేశారని, ట్రిపుల్ తలాక్‌కు పార్లమెంట్‌లో కేసీఆర్ మద్దతు ఇచ్చారన్నారు. మైనారిటీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా నగరంలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదని, నగరంలో భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్యే బీఎం నాగరాజు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్, కార్యదర్శి గడుగు గంగాధర్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, కేశ వేణు, వేణురాజ్, రామర్తి గోపి, వీక్కీ యాదవ్, సాగర్, జావీద్ అక్రం, రోహిత్ ఉన్నారు.

డ్రోన్ కెమెరాలు పట్టుకున్న పోలీసులు

నెహ్రూ పార్క్ సభలో కాంగ్రెస్ నాయకులు ఉపయోగించిన రెండు డ్రోన్ కెమెరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేనందున డ్రోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

క్లుప్తంగా

నవోదయ దరఖాస్తు గడువు పెంపు

ఖలీల్‌వాడి: జవహర్‌ నవోదయలో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తులను ఈనెల 15 వరకు పొడిగించినట్లు డీఈవో దుర్గాప్రసాద్‌ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024–2025 విద్యాసంవత్సరానికి 9వ తరగతి, ఇంటర్‌ మొదటి సంవత్సరం ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. www.navodaya.gov.in, www.nvsadmissionclassnine.in వెబ్‌సైట్‌ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు నవోదయ ప్రిన్సిపాల్‌ 7382086533 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

క్యాన్సర్‌ నివారణకు పరీక్షలు తప్పనిసరి



ఖలీల్‌వాడి: మహిళల్లో క్యాన్సర్‌ నివారణకు స్క్రీనింగ్‌ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్‌, జిల్లా జడ్జి కుంచాల సునీత అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ జనరల్‌ ఆసుపత్రిలో నేషనల్‌ క్యాన్సర్‌ అవర్నేస్‌ డే సందర్భంగా కోర్టులో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు ఆరోగ్య శిబిరంలో భాగంగా క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జీజీహెచ్‌ సూపరింటెండెంట్‌ ప్రతిమారాజ్‌, పురుషోత్తం, పద్మావతి, కోర్టు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ



నిజామాబాద్‌నాగారం: జాతీయస్థాయి బేస్‌బాల్‌ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి శంషాబాద్‌ ఎయిర్‌ఫోర్టుకు చేరుకున్న జిల్లా క్రీడాకారుల బృందానికి అధికారులు, నిర్వాహకులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ నెల 1 నుంచి 6 వరకు పంజాబ్‌లో నిర్వహించిన ఎంఎల్‌బీ బేస్‌బాల్‌ నేషనల్‌ కప్‌–2023 పోటీల్లో రాష్ట్ర స్ట్రైకర్స్‌ జట్టు తృతీయ స్థానం పొందింది. ఇందులో జిల్లాకు చెందిన క్రీడాకారులు నిహాల్‌ చంద్ర, కిశోర్‌, శ్రీకాంత్‌, వర్షిత్‌, జ్ఞానేశ్వర్‌, యశ్వంత్‌, వశీకరణ్‌, అక్షిత్‌, అశ్విత్‌, రోహిత్‌, శశాంక్‌, శ్రేయాస్‌ ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. అనంతరం జిల్లా బేస్‌బాల్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఆర్గనైజింగ్‌ కార్యదర్శి వినోద్‌, కోచ్‌లు నరేశ్‌, అనిల్‌, క్రీడాకారులకు పలువురు అభినందనలు తెలిపారు. క్రీడాకారులకు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల స్పోర్ట్స్‌ ఆఫీసర్‌ రామలక్ష్మయ్య, నోడల్‌ ఆఫీసర్‌ శేషకుమారి, జిల్లా సాఫ్ట్‌ బాల్‌ అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి గంగామోహన్‌, పీఈటీ రాజేందర్‌, క్రీడాకారుల తల్లిదండ్రులు ఉన్నారు.

నిస్వార్థ సేవే తన లక్ష్యం

- కౌన్సిలర్‌ నుంచి మంత్రి వరకు ఎదిగిన వైనం
- 30 ఏళ్లుగా సాదాసీదా జీవనం
- మాజీ మంత్రి డి సత్యనారాయణ జీవనశైలిపై కథనం..



మాజీ మంత్రి డి సత్యనారాయణ

జంగ్‌ తెలంగాణ

నిజామాబాద్‌నాగారం: ప్రజలకు అందించిన నిస్వార్థ సేవతోనే తనను 30 ఏళ్లు రాజకీయాల్లో కీలక పదవులు అనుభవించేలా చేసింది. ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుండి నడిపించడంలో కీలకపాత్ర పోషించిన మాజీ మంత్రి డి సత్యనారాయణ నేటితరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గత ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయకుండానే ప్రజల సహకారంతో కౌన్సిలర్‌ నుంచి ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలుపొందారు. సత్యనారాయణ సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం మంత్రిగా అవకాశం కల్పించింది. దీంతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూనే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సఫలీకృతులయ్యారు. దీంతో ప్రజా మన్ననలు పొందిన మాజీ మంత్రి సత్యనారాయణను ప్రజలు నేటికీ సత్తన్న అని పిలుస్తారు.

విద్యార్థి నాయకుడిగా..

జిల్లా కేంద్రంలోని కుమార్‌గల్లీకి చెందిన దూదియాల సత్యనారాయణ గిరిరాజ్‌ డిగ్రీ కళాశాలలో చదువుకునే రోజుల్లో విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎల్లారెడ్డిలో పని చేశారు. చిన్న వయస్సులోనే నిజామాబాద్‌ మున్సిపాలిటీలో 1978లో స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలుపొందారు.

దివంగత ఎన్టీఆర్‌ తెలుగుదేశం పార్టీ పెట్టగానే అందులో చేరారు. 1983 ఎన్నికల్లో నిజామాబాద్‌ నియోజకవర్గ స్థానానికి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయనకు ఎలాంటి గన్‌మెన్‌లు లేరు. 1985లో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందంతో పార్టీ అధిష్టానం రాష్ట్ర మైన్స్‌ అండ్‌, విద్యా, ఎక్సైజ్‌, రవాణాశాఖ మంత్రిగా అవకాశం కల్పించింది. రవాణాశాఖ మంత్రిగా పని చేస్తున్న సమయంలో ఉమ్మడి నిజామాబాద్‌ జిల్లాలోని ప్రతి మండలంలో నూతనంగా బస్టాండ్‌లు నిర్మించారు. 36 మండలాల్లో ఇప్పటికీ అవి చెక్కుచెదరకుండా ఉన్నాయి. నగరంలో పేదలకు ఇండ్లు లేక అవస్థలు పడుతున్న విషయాన్ని నాటి ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్‌ దృష్టికి తీసుకెళ్లి కేబినెట్‌లో ఇండ్ల స్థలాలు ఇప్పించడానికి తీర్మానం చేయించారు. అందులో భాగంగా నగరంలోని వినాయక్‌నగర్‌, పాములబస్తీ, మిర్చికాంపౌండ్‌, నాగారం తదితర ప్రాంతాల్లో వందలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత ఆయనదే. నగరంలోని పాలిటెక్నిక్‌ కళాశాల అభివృద్ధికి కృషి చేశారు.

ప్రజలే స్వచ్ఛందంగా గెలిపించారు

నేను కౌన్సిలర్‌, ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన సమయంలో ఎలాంటి ఆర్భాటాలకు పోలేదు. ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ఎమ్మెల్యేగా గెలిచాను. నేను ప్రచారానికి వెళ్తే.. సత్తన్న నీకెందుకే మేమున్నాం కదా అంటూ ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మరీ గెలిపించారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయలేదు. నిస్వార్థంగా సేవా చేశాను. ఇప్పుడు నాకు 74 ఏళ్లు. ఎలాంటి షుగర్‌, బీపీ లేదు. పదేళ్లుగా బీజేపీలో ఉండి పార్టీ గెలుపునకు కృషి చేస్తున్నాను. ఇప్పటికీ చాలా మంది వచ్చి సలహాలు తీసుకుంటారు. ప్రతినిత్యం వాకింగ్‌, యోగా సైతం చేస్తాను. ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్‌తో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నా.

– డి సత్యనారాయణ, మాజీ మంత్రి

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

బాన్సువాడ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కోటగిరి(రుద్రూర్‌): బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని బాన్సువాడ అసెంబ్లీ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. కోటగిరి మండలంలోని గన్నారం, లింగాపూర్‌, శ్రీనివాస్‌ కాలనీ, బస్వాపూర్‌, అడ్కాస్‌పల్లి, నాగేంద్రపురం, దేవునిగుట్ట తండా, కొత్తపల్లి, ఎక్లాస్‌పూర్‌ క్యాంపు, ఎక్లాస్‌పూర్‌ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి పక్షాల మాయ మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్‌ సహకారంతో బాన్సువాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు బీఆర్‌ఎస్‌ మేనిఫెస్టోను వివరించారు. గన్నారం క్రాస్‌ రోడ్డు పక్కన ఉన్న హోటల్‌లో శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి మిర్చి తిని చాయి తాగారు. కార్యక్రమాల్లో బాన్సువాడ బీఆర్‌ఎస్‌ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్‌ భాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ ఉమ్మడి మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్‌, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బస్వాపూర్‌లో మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌ రెడ్డి

తనిఖీలో నగదు పట్టివేత



కామారెడ్డి క్రైం/ భిక్కనూర్‌: కామారెడ్డి సమీపంలోని టేక్రియాల్‌ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తుండగా కారులో ఒకరి నుంచి రూ.5 లక్షల నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజు పేర్కొన్నా రు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఫ్లయింగ్‌ స్క్వాడ్‌ బృందానికి అప్పగించినట్లు తెలిపారు. భిక్కనూరు సమీపంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఒకరి నుంచి రూ. లక్షాముడు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాయికుమార్‌ తెలిపారు. నగదును టాస్క్‌ఫోర్స్‌ సిబ్బందికి అప్పగించినట్లు పేర్కొన్నారు.


ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి: ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ డైరెక్టర్‌ ఎస్‌. శ్రీనివాస్‌ మంగళవారం తెలిపారు. ఎలక్ట్రీషియన్‌ కోర్సు 30 రోజులు, సీసీ టీవీ రిపేరింగ్‌ 13 రోజులు, సెల్‌ఫోన్‌ రిపేరింగ్‌ 30 రోజులు, కంప్యూటర్‌ అకౌంటింగ్‌ 30 రోజుల శిక్షణ ఉంటుందన్నారు. ఉచిత శిక్షణతో పాటు భోజన సదుపాయం, హాస్టల్‌ వసతి ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందిస్తారని తెలిపారు. నిజామాబాద్‌, కామారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంతం యువత ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 14 నుంచి ఎలక్ట్రీషియన్‌ కోర్సు, 15 నుంచి సీసీటీవీ రిపేరింగ్‌, సెల్‌ఫోన్‌ రిపేర్‌, కంప్యూటర్‌ అకౌంటింగ్‌ కోర్సుల శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్‌ కార్డ్‌, రేషన్‌ కార్డ్‌, పదోతరగతి ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్టు సైజ్‌ ఫొటోలతో డిచ్‌పల్లిలో ఉన్న కార్యాలయంలో సంప్రదించి రిజిస్ట్రేషన్‌ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08461–295428 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఉత్సాహంగా 'సాక్షి' స్పెల్‌బీ



స్పెల్‌బీ పరీక్ష రాస్తున్న ఎస్‌ఆర్‌ విద్యార్థులు



ఎస్‌ఎఫ్‌ఎస్‌ స్కూల్‌లో..

- పరీక్షల్లో పోటీపడ్డ విద్యార్థులు

SAKSHI SPELL Bee

నిజామాబాద్‌ సిటీ: భవిష్యత్‌లో పైచదువులకు 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. నగర శివారులోని ఎస్‌ఆర్‌, నగరంలోని ఎస్‌ఎఫ్‌ఎస్‌ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాశారు. కఠినమైన ప్రశ్నలకు సులువుగా, అర్థమయ్యేలా పరీక్షలు రాసి తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల స్థాయిలో 'సాక్షి' ప్రతి ఏడాది నిర్వహించే పరీక్షలతో కాంపిటేటివ్‌ స్పిరిట్‌ పెరుగుతుందని, ఇది తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఎస్‌ ప్రిన్సిపాల్‌ జాయిస్‌ థామస్‌, ఎస్‌ఆర్‌ ప్రయిమ్‌ ప్రిన్సిపాల్‌ మేరీ, ఐఐటీ ఫ్యాకల్టీ మ్యాక్స్‌ వెంకట్‌ కులకర్ణి, ప్రవీణ్‌ పాల్గొన్నారు.

ప్రతిభకు ఎంతో ఉపయోగం



'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. ఎంతో బాగా పరీక్ష రాసాను. తప్పకుండా బహుమతి వస్తుందని ఆశిస్తున్నా. – షేక్‌ హయానా అహ్మద్‌, 4వతరగతి, ఎస్‌ఆర్‌ స్కూల్‌

సంతోషంగా ఉంది



'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇలాంటి పరీక్షలు ఉన్నత చదువులకు ఉపయోగపడతాయి. స్పెల్‌బీలో పాల్గొనే అవకాశం కల్పించిన సాక్షికి కృతజ్ఞతలు. – దేదివ్య, 9వతరగతి, ఎస్‌ఆర్‌ స్కూల్‌

నాలెడ్జ్‌ పెరుగుతుంది



స్పెల్‌బీ పరీక్ష రాశాను. దీనివల్ల చదువుపై పట్టు సాధిస్తాను, చదువుపై నాణ్యత, నాలెడ్జ్‌ పెరుగుతుంది. స్పెల్లింగ్స్‌ అవగాహన వస్తుంది. స్పోకెన్‌ ఇంగ్లిష్‌పై పట్టు సాధించేందుకు ఉపయోగపడుతుంది. 'సాక్షి'కి థ్యాంక్యూ. – అనన్య, ఎస్‌ఎఫ్‌ఎస్‌

ఎంతో సులువుగా..



స్పెల్‌బీ పరీక్ష చాలా సులువగా ఉంది. పరీక్ష రాస్తుంటే ఆనందంగా అనిపించింది. మునుముందు 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించే స్పెల్‌బీలో తప్పకుండా పాల్గొంటాను. – జి.రవీందర్‌, 7వ తరగతి ఎస్‌ఎఫ్‌ఎస్‌

మ్యాథ్స్‌బీ బాగా నచ్చింది



సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్‌బీ పరీక్ష బాగా నచ్చింది. ఈ పరీక్ష రాయడంతో ఎంతో మెరుగు పడతాం. ఎంత ఎక్కువ చదివితే అంత ఎక్కువగా గుర్తుంటుంది. స్పెల్‌బీ ప్రతి సంవత్సరం పెట్టాలి. – ప్రిన్స్‌ జోసఫ్‌, 7వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

ఇష్టంతో పరీక్ష రాశా..



నాకు ఎంతో ఇష్టమైన స్పెల్‌బీలో పాల్గొని మ్యాస్‌బీ పరీక్ష రాశాను. దీంతో మ్యాస్‌బీలో ఏఏ పోర్షన్‌ ఉంటుందో తెలుసుకుని దానికి ఎలా సన్నద్ధం కావాలో తెలుసుకున్నాను. – సాత్విక్‌, 8వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

స్నేహితులతో కలిసి..



స్పెల్‌బీ పరీక్షలో పాల్గొనడం సంతోషంగా అనిపించింది. స్నేహితులందరూ స్పెల్‌బీలో పాల్గొంటున్నారని తెలిసి నేను పరీక్షలో పాల్గొన్న. పరీక్ష రాస్తున్నంత ఎంతో సంతోషంగా అనిపించింది. – విష్ణున్‌, 5వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

అవగాహన పెరిగింది



మ్యాథ్స్‌బీ పరీక్ష రాశాను బాగుంది. ఈ పరీక్షలో మ్యాస్‌పై పట్టుసాధించగలను అనే నమ్మకం ఏర్పడింది. ఎంతో సంతోషంగా పరీక్ష రాశాను. సాక్షికి కృతజ్ఞతలు. – ఇందుమతి, 5వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

పరీక్షల్లో భయం పోతుంది



సాక్షి స్పెల్‌బీ పరీక్షలో పాల్గొనడం తనకు ఎంతో అనుభూతినిచ్చింది. ఇలాంటి పరీక్షలో పాల్గొంటే రాబోయే పరీక్షల్లో భయం లేకుండా రాసే అవకాశం ఉంటుంది. – కృతజ్ఞ, 5వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

బైక్‌లో పాము కలకలం

ఎడపల్లి: మండలంలోని జానకంపేట్‌ గ్రామంలో ఓ బైక్‌లోకి పాము చొరబడింది. ఇది చూసిన స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన బైకును స్టార్ట్‌ చేస్తుండగా సీటు లోపల పాము కనిపించడంతో స్థానికులకు సమాచారం అందించారు. దీంతో వారు పాములు పట్టే వ్యక్తికి సమాచారం అందించడంతో పామును పట్టుకొని అడవిలో వదిలేశారు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

రైస్‌మిల్‌పై దాడి

ఖలీల్‌వాడి: నగరంలోని వెంకటరామయ్య రైస్‌మిల్‌పై దాడిచేసి పీడీఎస్‌ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐలు అజయ్‌బాబు, అంజయ్య మంగళవారం తెలిపారు. సుమారు 54 క్వింటాళ్ల పీడీఎస్‌ బియ్యాన్ని పట్టుకున్నామని వీటి విలువ రూ. 8.50 లక్షలు ఉంటుందన్నారు. బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

క్రైం కార్నర్‌

ఒకరి అదృశ్యం



వర్ని: బోధన్‌ పట్టణానికి చెందిన షేర్ల స్వామి గౌడ్‌ అనే వృద్ధుడు అదృశ్యమైనట్లు ఎస్సై కృష్ణకుమార్‌ మంగళవారం తెలిపారు. పాతవర్ని గ్రామంలో ఈ నెల 2న స్వామి గౌడ్‌ తమ్ముడు మృతి చెందగా దినకర్మకు హాజరై ఇంటికి చేరుకోలేదు. దీంతో బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రూ.2.39 కోట్ల నగదు రిలీజ్‌

సుభాష్‌నగర్‌: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడల్‌ కోడ్‌లో భాగంగా పోలీస్‌, ఎస్‌ఎస్‌టీ, ఎఫ్‌ఎస్‌టీ బృందాలు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాయి. అందులో భాగంగా ఇప్పటివరకు 119 కేసులు నమోదు చేసి రూ.4,44,27,205 ఆధారాలు చూపని నగదు, బంగారాన్ని సీజ్‌ చేశారు. జిల్లా గ్రీవెన్స్‌ కమిటీ విచారణ నిమిత్తం 102 కేసులకు సంబంధించి రూ.2,39,61,458 నగదును రిలీజ్‌ చేశారు. రెండు కేసులకు సంబంధించి రూ.1,04,85,500 నగదును ఆదాయపన్ను శాఖకు అప్పగించారు. మరో నాలుగు కేసులకు సంబంధించి రూ.71,06,310 నగదును ఆదాయ పన్నుశాఖకు సిఫారసు చేశారు. 10 కేసులకు సంబంధించి రూ.22,21,937 నగదుపై విచారణ చేపట్టాల్సి ఉంది.

పెట్రోల్‌ దొంగిలించిన వ్యక్తికి దేహశుద్ధి

కామారెడ్డి టౌన్‌: జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్‌ దొంగిలించిన వ్యక్తిని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి జేపీఎన్‌ రోడ్‌లో సోమవారం రాత్రి పలు ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్‌ను దొంగలిస్తున్న వ్యక్తిని స్థానికులు పట్టుకున్నారు. దేహశుద్ధి చేస్తుండగా పారిపోయాడు. పోలీసులు రాత్రి సమయంలో పికెటింగ్‌ చేయాలని స్థానికులు కోరారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



మోపాల్‌: మండలంలోని న్యాల్‌కల్‌కు చెందిన సాయిరాం (21) చికిత్స పొందుతూ మృతిచెందాడు. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్‌కల్‌కు చెందిన సాయిరాం ఓ హోటల్‌లో వెయిటర్‌గా పని చేస్తున్నాడు. తన నానమ్మ, తాతతో కలిసి టీవీఎస్‌ ఎక్సెల్‌పై ఆదివారం న్యాల్‌కల్‌ నుంచి మల్లారం వైపు వెళ్తున్నాడు. అదేసమయంలో మల్లారం నుంచి న్యాల్‌కల్‌ వైపు అదే గ్రామానికి చెందిన నరేశ్‌, కళ్యాణ్‌ కారులో వస్తున్నారు. ధర్మారం శివారులో ఆటోను ఓవర్‌ టెక్‌ చేయబోయి సాయిరాం కారును ఢీకొన్నాడు. ఈ ఘటనలో సాయిరాం, ఆయన నానమ్మకు తీవ్ర గాయాలు కాగా జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. సాయిరాం తలలో రక్తం గడ్డ కట్టగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఇదిలా ఉండగా మృతుడి కుటుంబీకులు నరేశ్‌, కళ్యాణ్‌ ఇంటి ఎదుట ఆందోళన చేసేందుకు యత్నించారు. సీఐ వెంకట నారాయణ, ఎస్సైలు మహేశ్‌, గంగాధర్‌, గ్రామ పెద్దలు వారిని సముదాయించే ప్రయత్నంచేశారు. పోలీసులు, గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఒప్పించడంతో చివరకు ఆందోళనను విరమించారు. అనంతరం సాయిరాం అంత్యక్రియలు నిర్వహించారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

రెంజల్‌: అప్పుల బాధ తట్టుకోలేక ఓ యువకుడు గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కందకుర్తిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై ఉదయ్‌కుమార్‌ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్‌కు చెందిన మడుపతి శివకుమార్‌(23) ఓ ప్రైవేట్‌ షాపింగ్‌మాల్‌లో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఇంటి నుంచి బయలుదేరిన శివకుమార్‌ కందకుర్తి గోదావరి వంతెన వద్దకు వచ్చి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బైక్‌, సెల్‌ఫోన్‌ను వంతెనపై ఉండటంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కుటుంబీకులు సాయంత్రం శివకుమార్‌కు ఫోన్‌ చేయగా పోలీసులు జరిగిన విషయాన్ని వెల్లడించారు. మంగళవారం జాలార్లతో వెతికించగా మృతదేహం లభించిందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా శివకుమార్‌ తాను పనిచేస్తున్న షాపులో కొందరికి అప్పు ఉన్నానని వాటిని తీర్చాలని, ఐ మిస్‌ యు అంటూ చెల్లికి మెసెజ్‌ ద్వారా సమాచారం అందించినట్లు తెలిపారు. మృతుడి తండ్రి రాచప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

గోదావరిలో పడి మహిళ..

నవీపేట: మండలంలోని యంచ గోదావరి నదిలో ఓ మహిళ పడి మృతి చెందినట్లు ఎస్సై యాదగిరి గౌడ్‌ మంగళవారం తెలిపారు. వర్ని మండలంలోని ఉమ్మాపూర్‌ గ్రామానికి చెందిన మూగ, చెవిటి ఉన్న సట్టి గంగామణి (38) తండ్రి గంగబోయి, సోదరి శివవ్వతో కలిసి సోమవారం బాసరలోని సరస్వతీ దేవి ఆలయానికి వచ్చారు. గోదావరిలో స్నానం చేస్తానని వెళ్లిన గంగామణి తిరిగి రాలేదు. పరిసర ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ దొరకలేదు. మంగళవారం ఉదయం యంచ శివారులోని గోదావరి నదిలో గంగామణి మృతదేహం లభ్యమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కామారెడ్డి క్రైం: ప్రమాదవశాత్తు లారీ కింద పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌ ప్రాంతంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. దేవునిపల్లి గ్రామానికి చెందిన మీసాల నితిన్‌(21) డిగ్రీ పూర్తి చేసి ఓ రియల్‌ ఎస్టేట్‌ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు. స్కూటీపై నిజామాబాద్‌ రోడ్డు వైపు వెళ్తుండగా రాంగ్‌ రూట్లో వచ్చిన మరో బైక్‌ ఢీకొన్నది.

ఈ క్రమంలో పక్కనుంచి వెళ్తున్న ధాన్యం లారీ వెనక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భార్యపై హత్యాయత్నం

డిచ్‌పల్లి: బీబీపూర్‌ తండాలో బానోత్‌ సరోజపై భర్త బానోత్‌ రాజు కత్తితో దాడి చేసినట్లు ఎస్సై మహేశ్‌ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బగ్గీబాయి, గణపతిల పెద్ద కుమార్తె సరోజను ఇందల్వాయి మండలం గండితండాకు చెందిన బానోత్‌ రాజుకు ఇచ్చి పెళ్లిచేశారు. భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో ఆరు నెలలుగా సరోజ తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఎన్నిసార్లు పిలిచినా భార్య ఇంటికి రాకపోవడంతో భర్త ఆమెపై కోపం పెంచుకున్నాడు. సోమవారం రాత్రి ఇంట్లో చొరబడి సరోజపై కత్తితో దాడి చేసి చంపడానికి యత్నించాడు. తీవ్రంగా గాయపడ్డ సరోజను తండా వాసులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సరోజ తల్లి బగ్గీబాయి ఫిర్యాదు మేరకు రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

అంబంలో చోరీ

రుద్రూర్‌: మండలంలోని అంబం (ఆర్‌) గ్రామంలో రెండిండ్లలో చోరీ జరిగినట్లు ఎస్సై నీరేశ్‌ మంగళవారం తెలిపారు. గ్రామానికి చెందిన చిన్న సాయిలు తన ఇంటికి తాళం వేసి వేరు గ్రామానికి వెళ్లారు. మంగళవారం వచ్చి చూసే సరికి చోరీ జరిగినట్లు గుర్తించారు. రెండు తులాల బంగారం, రూ.60వేల నగదు దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. గ్రామంలోని మరో ఇంట్లో దుండగులు రూ. ఏడు వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో..

ఎడపల్లి: మండల కేంద్రంలోనిపెద్దమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం చోరీ జరిగింది. ఆలయంలోని హుండీని దుండగులు పగులగొట్టి నగదును దొంగిలించినట్లు ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం పేర్కొన్నారు.

మొబైల్‌ షాపులో..

రుద్రూర్‌: సులేమాన్‌నగర్‌ గ్రామంలో ఉన్న మొబైల్‌ షాపులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. దుకాణం వెనుక భాగంలో రేకును దుండగులు కోసి దొంగతనానికి పాల్పడ్డారు. షాపులో ఉన్న 17 మొబైల్స్‌ ఎత్తు కెళ్లినట్లు పోలీసులు తెలిపారు. దొంగను పట్టుకుని ఫోన్లను రికవరీ చేయాలని బాధితుడు కోరాడు.

వర్నిలో ద్విచక్ర వాహనం..

వర్ని: మండల కేంద్రంలో ఇంటి ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం తెల్లవారుజామున దొంగిలించినట్లు బాధితుడు పేర్కొన్నాడు. సోమవారం రాత్రి ఇంటిముందు పార్క్‌ చేసిన తన బైక్‌ కనిపించలేదని తెలిపాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఇటీవల వర్ని పీఎస్‌ పరిధిలో ద్విచక్ర వాహనాలు, దొంగతనాలు ఎక్కువ అయ్యాయని పోలీసులు గస్తీ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

కామారెడ్డి క్రైం: మున్సిపల్‌ పరిధిలోని దేవునిపల్లి అంబేద్కర్‌ విగ్రహం ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో ఓ వ్యక్తి చోరీకి యత్నించాడు. ఈ ఘటన మంగళవారం వేకువజామున చోటు చేసుకుంది. ముసుగు ధరించి లోపలికి వచ్చిన ఓ వక్తి ఏటీఎంను పగులగొట్టి నగదును బయటకు తీసేందుకు విఫలయత్నం చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. దేవునిపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నిందితుడిని మండలంలోని గర్గుల్‌ గ్రామానికి చెందిన చిట్టాపురం నరేశ్‌గా గుర్తించారు.

సాక్షి
నిజామాబాద్
బుధవారం । 8 । నవంబర్ । 2023



ఉత్సాహంగా స్పెల్‌బీ

సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ, మ్యాథ్స్ బీ పరీక్షలకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు.

- IIలో ▸



పరీక్షలు తప్పనిసరి..

మహిళల్లో క్యాన్సర్ నివారణకు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని జిల్లా జడ్జి కుంచాల సునీత సూచించారు.

- IIలో ▸

గరిష్టం/కనిష్టం
31.4 /22.3

వాతావరణం

ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమవుతుంది. రాత్రి పొగ మంచు కురుస్తుంది. కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశాలున్నాయి.

న్యూస్‌రీల్

జీజీహెచ్‌లో నవజాత శిశువు మృతి



ఖలీల్‌వాడి: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నవజాత శిశువు మృతి చెందింది. ఈ నెల 3న మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన తహద్దీన్‌బేగం ఆస్పత్రిలో అడ్మిట్ అయి మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువుకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని 4న పీడియాట్రిక్ సెక్షన్‌లోని ఐసీయూలో ఉంచారు. అయితే శిశువు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగితే సిబ్బంది బాగుందని చెప్పారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కాగా మంగళవారం ఉదయం 11 గంటలకు ఆస్పత్రి సిబ్బంది శిశువు మృతి చెందినట్లు చెప్పారు. శిశువు మృతికి గల కారణాలను వివరించలేదన్నారు. జీజీహెచ్‌లో ఆరు రోజుల్లో ముగ్గురు శిశువులు మృతి చెందినట్లు తెలిసింది.

నాటు తుపాకీ లభ్యం



ఖలీల్‌వాడి : నిజామాబాద్ నగరంలోని నిజాం కాలనీలో ఓ గోదాంలో పీడీఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు సమాచారం అందడంతో తనిఖీలకు వెళ్లిన పోలీసులకు నాటు తుపాకీ, కత్తులు దొరికాయి. దీంతో పోలీసులు విస్తుపోయారు. పీడీఎస్ బియ్యం, దొరికిన ఆయుధాలు స్వాధీనం చేసుకొని నగరంలోని మాలపల్లికి చెందిన మీర్ అంజాద్ బేగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అంజాద్ బేగ్ తండ్రి గతంలో వివిధ కేసుల్లో జైలు శిక్ష అనుభవించినట్లు పోలీసులు గుర్తించారు. కంట్రీ మేడ్ తుపాకులు ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ తనిఖీల్లో సౌత్ సీఐ వెంకటనారాయణ, ఆరో టౌన్ ఎస్సై రవీందర్ తనిఖీల్లో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షకీల్ మిల్లులో అవినీతిపై అధికారులు స్పందించాలి



ఖలీల్‌వాడి: బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు సంబంధించిన రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై అధికారులు స్పందించాలని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత అండదండలతో ఎమ్మెల్యే షకీల్ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేకు సంబంధించిన రైస్ మిల్లులో సుమారు రూ.150 కోట్ల అవినీతి జరిగిందని అంచనా ఉందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ మిల్లులో ఉన్న ధాన్యాన్ని ఇంకో రైస్ మిల్లుకు ట్రాన్స్‌ఫర్ చేశామని బూటకపు మాటలు చెబుతున్నారని ఆరోపించారు. మిల్లులో జరిగిన అవినీతిలో ఎమ్మెల్యే షకీల్ ప్రమేయం ఉన్నందున ఆధారాలతో సహా బోధన్ ఎన్నికల అధికారిని కలిసి షకీల్‌ను అనర్హుడిగా ప్రకటించాలని ఫిర్యాదు చేస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ తెలిపారు. నాయకులు కేశ వేణు, రామర్తి గోపి, సాయిలు, కైసర్, నరేంద్ర సింగ్, మహేందర్ పాల్గొన్నారు.

ప్రత్యర్థులు.. ప్రతివ్యూహాలు



- ఎప్పటికప్పుడు మారుతున్న సమీకరణాలు
- అందరి దృష్టి కామారెడ్డి పైనే..
- కేసీఆర్, రేవంత్‌లకు దీటైన పోటీదారుగా వెంకటరమణారెడ్డి
- నిజామాబాద్ అర్బన్‌లోనూ అంచనాలకు అందని పరిస్థితులు

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో పార్టీల అభ్యర్థులు అనూహ్యంగా తెరపైకి రావడంతో ఎప్పటికప్పుడు సమీకరణలు మారుతున్నాయి. దీంతోప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రత్యర్థుల బలాలను ప్రతి వ్యూహాలు పన్నుతున్నారు. కాంగ్రెస్, బీజేపీలు మూడు విడతల్లో అభ్యర్థులను ఖరారు చేశాయి. బీజేపీ విషయానికి వస్తే బాన్సువాడ, ఎల్లారెడ్డి, బోధన్, నిజామాబాద్ రూరల్ అభ్యర్థుల కోసం కార్యకర్తలు ఎదురు చూడాల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల ఖరారుకు సంబంధించి నిజామాబాద్ అర్బన్, జుక్కల్, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, నిజామాబాద్ రూరల్ అభ్యర్థుల కోసం రెండు, మూడు విడతల్లో ఉత్కంఠగా ఎదురు చూడాల్సి వచ్చింది. ప్రత్యర్థులను బట్టి తమకు ద్వి ముఖ పోటీ ఉంటుందా.. త్రిముఖ పోటీ ఉంటుందా అనే అంశాలను బేరీజు వేసుకుంటూ వచ్చారు. ప్రత్యర్థులు, వారి సామాజిక వర్గాలను బట్టి ఎప్పటికప్పుడు వ్యూహాలు మార్చుకుంటూ వస్తున్నారు.

■ కామారెడ్డిలో బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ స్వయంగా బరిలోకి దిగడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రభావం పడుతుందని పార్టీ శ్రేణులు భావించాయి. అనూహ్యంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వస్తుండడంతో రాష్ట్రం చూపు ఇటువైపు మళ్లింది. రేవంత్ రావడం కారణంగా షబ్బీర్‌అలీ నిజామాబాద్ అర్బన్‌కు వలస రావాల్సి వచ్చింది. రేవంత్ కామారెడ్డి రాకతో చుట్టుపక్కల నియోజకవర్గాల్లో తమకు లాభం కలుగుతుందని కాంగ్రెస్ అంచనాలు వేసుకుంటోంది. కాగా ఇక్కడే మరో ప్రత్యేకత నెలకొంది. బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి క్షేత్రస్థాయిలో తిరుగులేని పట్టు కలిగి ఉన్నారు. దీంతో ఇక్కడ కేసీఆర్, రేవంత్, వెంకటరమణారెడ్డి మధ్య త్రిముఖ పోరు హోరాహోరీగా జరుగనుంది. ముఖ్యంగా వెంకటరమణారెడ్డి స్థానికత అంశంతో ముందుకెళ్తున్నారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డాల్సిన ఆవశ్యకత నెలకొంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు కామారెడ్డిలో అంచనాలు అందని పరిస్థితి ఉండడం విశేషం. నిజామాబాద్ అర్బన్‌లో బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ, బీఆర్‌ఎస్ అభ్యర్థి గణేశ్‌గుప్తా హోరాహోరీ తలపడుతున్న నేపథ్యంలో షబ్బీర్ రాకతో మరింత వేడి పెరిగింది.

■ బాల్కొండలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి ప్రశాంత్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ, కాంగ్రెస్ అభ్యర్థి సునీల్‌రెడ్డి మధ్య త్రిముఖ పోరు నడుస్తోంది. ఇక్కడ ఎవరు ఎవరి ఓట్లు చీలుస్తారో ఎవరికి మేలు కలుగుతుందో అనేది అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఆర్మూర్‌లోనూ వినయ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి మధ్య త్రిముఖ పోటీ నడుస్తోంది. బోధన్‌లో మాత్రం సిట్టింగ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి షకీల్‌కు ఎదురుగాలి వీస్తుండడంతో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి దూకుడు ప్రదర్శిస్తున్నారు.

అంతుచిక్కని ఓటరు నాడి..

ఓటరు నాడి ఏవిధంగా ఉంటుందనే విషయమై అంతుచిక్కని పరిస్థితి నెలకొందని కొందరు అభ్యర్థులు పరేషాన్ అవుతున్నారు. బరిలోకి దిగుతున్న ప్రత్యర్థులు ఊహించిన వారు కాకుండా అనూహ్యంగా మారడంతో కొన్ని చోట్ల ప్రత్యేక వాతావరణం నెలకొంది. నిజామాబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా షబ్బీర్‌అలీ తెరపైకి రావడంతో ఒక్కసారిగా ఇక్కడ సమీకరణాలన్నీ తారుమారయ్యాయి. సిట్టింగ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి గణేశ్ గుప్తాతో పాటు బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ సైతం చావోరేవో తేల్చుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. మైనారిటీ ఓట్లు అత్యధికంగా ఉండడంతో షబ్బీర్‌కు కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ స్థానం పూర్తిగా అర్బన్ ప్రాంతం కావడంతో పాటు గతంలో వివిధ ఎన్నికల్లో పోలింగ్ శాతం రాష్ట్ర సగటుకన్నా చాలా తక్కువగా నమోదు అవుతుండడంతో నాడి అంతుబట్టనివిధంగా ఉంది. దీంతో ఉత్కంఠ నెలకొంది.

హామీలను విస్మరించిన బీజేపీ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

- అర్బన్‌లో గణేశ్‌గుప్తా గెలుపు ఖాయం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ నాగారం : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ విభజన హామీలను విస్మరించిందని, గెలిచే ఆస్కారమే లేకుండా బీసీని సీఎం చేస్తామనడం గాలి మాటాలేనని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మంగళవారం రాత్రి నగరంలోని తన నివాసంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంలో తెలంగాణ లేదని, కాంగ్రెస్ భారత్ జోడో నినాదంలోనూ తెలంగాణ ప్రస్తావన లేదని, తెలంగాణ బాగు పట్ల ఆలోచన లేని ఆ రెండు పార్టీలు మనకు అవసరమా అన్నది ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను అన్యాయంగా, అక్రమంగా ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. తెలంగాణ ఏర్పాటును బీజేపీ ఎప్పుడూ ఓర్చుకోలేదని అన్నారు. ప్రధాని మోదీ నుంచి ప్రతి ఒక్క బీజేపీ నాయకుడు తెలంగాణ గురించి అవహేళన చేస్తూ మాట్లాడారే తప్పా మన స్ఫూర్తిగా సహకారం అందించిన సందర్భం లేదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు వంటి రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం అమలు చేయలేదని గుర్తు చేశారు. అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. నిజామాబాద్ అర్బన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి గణేశ్‌గుప్తా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడా లేని విధంగా బీసీ సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తుంటే ఏమీ చేయలేదని ప్రధాని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. షాదీ ముబారక్ తప్పా ముస్లింలకు బీఆర్‌ఎస్ చేసిందేమీ లేదని నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యలపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీ విద్యార్థుల కోసం 200 పాఠశాలలు పెట్టిన సీఎం కేసీఆర్ అన్నారు. ఇందల్‌వాయి జెడ్పీటీసీ గడ్డం సుమనా రెడ్డి, మహిళా నాయకులు అపర్ణ, విశాలినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత కారు తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న అధికారులు

నిజామాబాద్‌నాగారం: ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కారును మంగళవారం నిజామాబాద్ నగరంలో ఎన్నికల కమిషన్ అధికారులు, పోలీసులు తనిఖీ చేశారు. కారులో నుంచి కవిత దిగి తనిఖీలకు సహకరించారు. కారును క్షుణ్ణంగా పరిశీలించారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు చేసుకోవాలి

- వీసీలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

సుభాష్‌నగర్ : రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ నెల 18న సెకండ్ ర్యాండమైజేషన్ నిర్వహించాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలిస్తూ నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ యాదిరెడ్డి పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్

నాలుగో రోజు 13 నామినేషన్లు

సుభాష్‌నగర్ : శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లా పరిధిలోని ఆరు నియోజకవర్గాలకు సంబంధించి మంగళవారం 13 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. నిజామాబాద్ రూరల్‌లో నలుగురు, అర్బన్‌లో ముగ్గురు, ఆర్మూర్, బోధన్, బాన్సువాడలో ఇద్దరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. ఆర్మూర్ సెగ్మెంట్ నుంచి చెరుకు ప్రేమ్‌కుమార్(ధర్మసమాజ్ పార్టీ), పి వినయ్‌కుమార్‌రెడ్డి(కాంగ్రెస్) నామినేషన్లు సమర్పించారు. బోధన్ నుంచి సయ్యద్ అస్గర్ (స్వతంత్ర), జునైద్ అహ్మద్ ఖలీల్ (స్వతంత్ర), బాన్సువాడ నుంచి నీరడి ఈశ్వర్(బీఎస్పీ), పరిగె(పోచారం) శ్రీనివాస్‌రెడ్డి(బీఆర్‌ఎస్) రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి రాగి అనిల్ (స్వతంత్ర), ఫజల్ కరీం (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర) నామినేషన్లు సమర్పించారు. నిజామాబాద్ రూరల్ నుంచి పి తిరుపతి రెడ్డి (స్వతంత్ర), బాజిరెడ్డి జగన్మోహన్ (స్వతంత్ర), కె సుభాష్ (ధర్మసమాజ్ పార్టీ), ఆర్ ప్రశాంత్ (ధర్మసమాజ్ పార్టీ) నామినేషన్లు అందజేశారు. బాల్కొండ నియోజకవర్గం నుంచి నామినేషన్లు దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు. కాగా బుధ, గురువారాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. దీంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద పకడ్బందీ బందోబస్తు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 37 నామినేషన్లు దాఖలయ్యాయి.

దొరలు, ప్రజలకు మధ్య ఎన్నికలు

- మాజీ మంత్రి, కాంగ్రెస్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ
- నగరంలో ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న షబ్బీర్ అలీ



మాజీ మంత్రి, అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీకి పూలాంగ్ వద్ద స్వాగతం పలుకుతున్న నాయకులు

ఖలీల్‌వాడి : దొరలకు, తెలంగాణ ప్రజలకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. ఆయనకు స్వాగతం పలుకుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్ నుంచి నెహ్రూపార్క్ వరకు కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నెహ్రూనగర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి లేదన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వక యువతను తాగుబోతులను చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత లిక్కర్ దందా చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. తెలంగాణలో మసీదులు కూల్చివేశారని, ట్రిపుల్ తలాక్‌కు పార్లమెంట్‌లో కేసీఆర్ మద్దతు ఇచ్చారన్నారు. మైనారిటీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా నగరంలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదని, నగరంలో భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్యే బీఎం నాగరాజు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్, కార్యదర్శి గడుగు గంగాధర్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, కేశ వేణు, వేణురాజ్, రామర్తి గోపి, వీక్కీ యాదవ్, సాగర్, జావీద్ అక్రం, రోహిత్ ఉన్నారు.

డ్రోన్ కెమెరాలు పట్టుకున్న పోలీసులు

నెహ్రూ పార్క్ సభలో కాంగ్రెస్ నాయకులు ఉపయోగించిన రెండు డ్రోన్ కెమెరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేనందున డ్రోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

క్లుప్తంగా

నవోదయ దరఖాస్తు గడువు పెంపు

ఖలీల్‌వాడి: జవహర్‌ నవోదయలో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తులను ఈనెల 15 వరకు పొడిగించినట్లు డీఈవో దుర్గాప్రసాద్‌ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024–2025 విద్యాసంవత్సరానికి 9వ తరగతి, ఇంటర్‌ మొదటి సంవత్సరం ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. www.navodaya.gov.in, www.nvsadmissionclassnine.in వెబ్‌సైట్‌ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు నవోదయ ప్రిన్సిపాల్‌ 7382086533 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

క్యాన్సర్‌ నివారణకు పరీక్షలు తప్పనిసరి



ఖలీల్‌వాడి: మహిళల్లో క్యాన్సర్‌ నివారణకు స్క్రీనింగ్‌ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్‌, జిల్లా జడ్జి కుంచాల సునీత అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ జనరల్‌ ఆసుపత్రిలో నేషనల్‌ క్యాన్సర్‌ అవర్నేస్‌ డే సందర్భంగా కోర్టులో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు ఆరోగ్య శిబిరంలో భాగంగా క్యాన్సర్‌ స్క్రీనింగ్‌ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జీజీహెచ్‌ సూపరింటెండెంట్‌ ప్రతిమారాజ్‌, పురుషోత్తం, పద్మావతి, కోర్టు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ



నిజామాబాద్‌నాగారం: జాతీయస్థాయి బేస్‌బాల్‌ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి శంషాబాద్‌ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న జిల్లా క్రీడాకారుల బృందానికి అధికారులు, నిర్వాహకులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ నెల 1 నుంచి 6 వరకు పంజాబ్‌లో నిర్వహించిన ఎంఎల్‌బీ బేస్‌బాల్‌ నేషనల్‌ కప్‌–2023 పోటీల్లో రాష్ట్ర స్ట్రైకర్స్‌ జట్టు తృతీయ స్థానం పొందింది. ఇందులో జిల్లాకు చెందిన క్రీడాకారులు నిహాల్‌ చంద్ర, కిశోర్‌, శ్రీకాంత్‌, వర్షిత్‌, జ్ఞానేశ్వర్‌, యశ్వంత్‌, వశీకరణ్‌, అక్షిత్‌, అశ్విత్‌, రోహిత్‌, శశాంక్‌, శ్రేయాన్‌ ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. అనంతరం జిల్లా బేస్‌బాల్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఆర్గనైజింగ్‌ కార్యదర్శి వినోద్‌, కోచ్‌లు నరేశ్‌, అనిల్‌, క్రీడాకారులకు పలువురు అభినందనలు తెలిపారు. క్రీడాకారులకు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల స్పోర్ట్స్‌ ఆఫీసర్‌ రామలక్ష్మయ్య, నోడల్‌ ఆఫీసర్‌ శేషుకుమారి, జిల్లా సాఫ్ట్‌ బాల్‌ అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి గంగామోహన్‌, పీఈటీ రాజేందర్‌, క్రీడాకారుల తల్లిదండ్రులు ఉన్నారు.

నిస్వార్థ సేవే తన లక్ష్యం

- కౌన్సిలర్‌ నుంచి మంత్రి వరకు ఎదిగిన వైనం
- 30 ఏళ్లుగా సాదాసీదా జీవనం
- మాజీ మంత్రి డి సత్యనారాయణ జీవనశైలిపై కథనం..



మాజీ మంత్రి డి సత్యనారాయణ

జంగ్ తెలంగాణ

నిజామాబాద్‌నాగారం: ప్రజలకు అందించిన నిస్వార్థ సేవతోనే తనను 30 ఏళ్లు రాజకీయాల్లో కీలక పదవులు అనుభవించేలా చేసింది. ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుండి నడిపించడంలో కీలకపాత్ర పోషించిన మాజీ మంత్రి డి సత్యనారాయణ నేటితరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గత ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయకుండానే ప్రజల సహకారంతో కౌన్సిలర్‌ నుంచి ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలుపొందారు. సత్యనారాయణ సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం మంత్రిగా అవకాశం కల్పించింది. దీంతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూనే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సఫలీకృతులయ్యారు. దీంతో ప్రజా మన్ననలు పొందిన మాజీ మంత్రి సత్యనారాయణను ప్రజలు నేటికీ సత్తన్న అని పిలుస్తారు.

విద్యార్థి నాయకుడిగా..

జిల్లా కేంద్రంలోని కుమార్‌గల్లీకి చెందిన దూదియాల సత్యనారాయణ గిరిరాజ్‌ డిగ్రీ కళాశాలలో చదువుకునే రోజుల్లో విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎల్లారెడ్డిలో పని చేశారు. చిన్న వయస్సుల్లోనే నిజామాబాద్‌ మున్సిపాలిటీలో 1978లో స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలుపొందారు.

దివంగత ఎన్టీఆర్‌ తెలుగుదేశం పార్టీ పెట్టగానే అందులో చేరారు. 1983 ఎన్నికల్లో నిజామాబాద్‌ నియోజకవర్గ స్థానానికి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయనకు ఎలాంటి గన్‌మెన్‌లు లేరు. 1985లో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొండంతో పార్టీ అధిష్ఠానం రాష్ట్ర మైన్స్‌ అండ్‌, విద్యా, ఎక్సైజ్‌, రవాణాశాఖ మంత్రిగా అవకాశం కల్పించింది. రవాణాశాఖ మంత్రిగా పని చేస్తున్న సమయంలో ఉమ్మడి నిజామాబాద్‌ జిల్లాలోని ప్రతి మండలంలో నూతనంగా బస్టాండ్‌లు నిర్మించారు. 36 మండలాల్లో ఇప్పటికీ అవి చెక్కుచెదరకుండా ఉన్నాయి. నగరంలో పేదలకు ఇండ్లు లేక అవస్థలు పడుతున్న విషయాన్ని నాటి ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్‌ దృష్టికి తీసుకెళ్లి కేబినెట్‌లో ఇండ్ల స్థలాలు ఇప్పించడానికి తీర్మానం చేయించారు. అందులో భాగంగా నగరంలోని వినాయక్‌నగర్‌, పాములబస్తీ, మిర్చికాంపౌండ్‌, నాగారం తదితర ప్రాంతాల్లో వందలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత ఆయనదే. నగరంలోని పాలిటెక్నిక్‌ కళాశాల అభివృద్ధికి కృషి చేశారు.

ప్రజలే స్వచ్ఛందంగా గెలిపించారు

నేను కౌన్సిలర్‌, ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన సమయంలో ఎలాంటి ఆర్భాటాలకు పోలేదు. ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ఎమ్మెల్యేగా గెలిచాను. నేను ప్రచారానికి వెళ్తే.. సత్తన్న నీకెందుకే మేమున్నాం కదా అంటూ ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మరీ గెలిపించారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయలేదు. నిస్వార్థంగా సేవా చేశాను. ఇప్పుడు నాకు 74 ఏళ్లు. ఎలాంటి షుగర్‌, బీపీ లేదు. పదేళ్లుగా బీజేపీలో ఉండి పార్టీ గెలుపునకు కృషి చేస్తున్నాను. ఇప్పటికీ చాలా మంది వచ్చి సలహాలు తీసుకుంటారు. ప్రతినిత్యం వాకింగ్‌, యోగా సైతం చేస్తాను. ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్‌తో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నా.

– డి సత్యనారాయణ, మాజీ మంత్రి

ఉత్సాహంగా 'సాక్షి' స్పెల్‌బీ



స్పెల్‌బీ పరీక్ష రాస్తున్న ఎస్‌ఆర్‌ విద్యార్థులు



ఎస్‌ఎఫ్‌ఎస్‌ స్కూల్‌లో..

- పరీక్షల్లో పోటీపడ్డ విద్యార్థులు

SAKSHI SPELL Bee

నిజామాబాద్‌ సిటీ: భవిష్యత్‌లో పైచదువులకు 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. నగర శివారులోని ఎస్‌ఆర్‌, నగరంలోని ఎస్‌ఎఫ్‌ఎస్‌ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాశారు. కఠినమైన ప్రశ్నలకు సులువుగా, అర్థమయ్యేలా పరీక్షలు రాసి తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల స్థాయిలో 'సాక్షి' ప్రతి ఏడాది నిర్వహించే పరీక్షలతో కాంపిటేటివ్‌ స్పిరిట్‌ పెరుగుతుందని, ఇది తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఎస్‌ ప్రిన్సిపాల్‌ జాయిస్‌ థామస్‌, ఎస్‌ఆర్‌ ప్రయిమ్‌ ప్రిన్సిపాల్‌ మేరీ, ఐఐటీ ఫ్యాకల్టీ మ్యాక్స్‌ వెంకట్‌ కులకర్ణి, ప్రవీణ్‌ పాల్గొన్నారు.

ప్రతిభకు ఎంతో ఉపయోగం



'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. ఎంతో బాగా పరీక్ష రాసాను. తప్పకుండా బహుమతి వస్తుందని ఆశిస్తున్నా. – షేక్‌ హయానా అహ్మద్‌, 4వతరగతి, ఎస్‌ఆర్‌ స్కూల్‌

సంతోషంగా ఉంది



'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇలాంటి పరీక్షలు ఉన్నత చదువులకు ఉపయోగపడతాయి. స్పెల్‌బీలో పాల్గొనే అవకాశం కల్పించిన సాక్షికి కృతజ్ఞతలు.

– దేదివ్య, 9వతరగతి, ఎస్‌ఆర్‌ స్కూల్‌

నాలెడ్జ్‌ పెరుగుతుంది



స్పెల్‌బీ పరీక్ష రాశాను. దీనివల్ల చదువుపై పట్టు సాధిస్తాను, చదువుపై నాణ్యత, నాలెడ్జ్‌ పెరుగుతుంది. స్పెల్లింగ్స్‌ అవగాహన వస్తుంది. స్పోకెన్‌ ఇంగ్లిష్‌పై పట్టు సాధించేందుకు ఉపయోగపడుతుంది. 'సాక్షి'కి థ్యాక్యూ.

– అనన్య, ఎస్‌ఎఫ్‌ఎస్‌

ఎంతో సులువుగా..



స్పెల్‌బీ పరీక్ష చాలా సులువగా ఉంది. పరీక్ష రాస్తుంటే ఆనందంగా అనిపించింది. మునుముందు 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించే స్పెల్‌బీలో తప్పకుండా పాల్గొంటాను.

– జి.రవీందర్‌, 7వ తరగతి ఎస్‌ఎఫ్‌ఎస్‌

మ్యాథ్స్‌బీ బాగా నచ్చింది



సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్‌బీ పరీక్ష బాగా నచ్చింది. ఈ పరీక్ష రాయడంతో ఎంతో మెరుగు పడతాం. ఎంత ఎక్కువ చదివితే అంత ఎక్కువగా గుర్తుంటుంది. స్పెల్‌బీ ప్రతి సంవత్సరం పెట్టాలి.

– ప్రిన్స్‌ జోసఫ్‌, 7వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

ఇష్టంతో పరీక్ష రాశా..



నాకు ఎంతో ఇష్టమైన స్పెల్‌బీలో పాల్గొని మ్యాస్‌బీ పరీక్ష రాశాను. దీంతో మ్యాస్‌బీలో ఏఏ పార్షన్‌ ఉంటుందో తెలుసుకుని దానికి ఎలా సన్నద్ధం కావాలో తెలుసుకున్నాను.

– సాత్విక్‌, 8వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

స్నేహితులతో కలిసి..



స్పెల్‌బీ పరీక్షలో పాల్గొనడం సంతోషంగా అనిపించింది. స్నేహితులందరూ స్పెల్‌బీలో పాల్గొంటున్నారని తెలిసి నేను పరీక్షలో పాల్గొన్న. పరీక్ష రాస్తున్నంత ఎంతో సంతోషంగా అనిపించింది.

– విష్ణుస్‌, 5వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

అవగాహన పెరిగింది



మ్యాథ్స్‌బీ పరీక్ష రాశాను బాగుంది. ఈ పరీక్షలో మ్యాస్‌పై పట్టుసాధించగలను అనే నమ్మకం ఏర్పడింది. ఎంతో సంతోషంగా పరీక్ష రాశాను. సాక్షికి కృతజ్ఞతలు.

– ఇందుమతి, 5వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

పరీక్షల్లో భయం పోతుంది



సాక్షి స్పెల్‌బీ పరీక్షలో పాల్గొనడం తనకు ఎంతో అనుభూతినిచ్చింది. ఇలాంటి పరీక్షలో పాల్గొంటే రాబోయే పరీక్షల్లో భయం లేకుండా రాసే అవకాశం ఉంటుంది. – కృతజ్ఞ, 5వతరగతి, ఎస్‌ఎఫ్‌ఎస్‌

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

బాన్సువాడ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బస్వాపూర్‌లో మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌ రెడ్డి

కోటగిరి(రుద్రూర్‌): బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని బాన్సువాడ అసెంబ్లీ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. కోటగిరి మండలంలోని గన్నారం, లింగాపూర్‌, శ్రీనివాస్‌ కాలనీ, బస్వాపూర్‌, అడ్కాస్‌పల్లి, నాగేంద్రపురం, దేవునిగుట్ట తండా, కొత్తపల్లి, ఎక్లాస్‌పూర్‌ క్యాంపు, ఎక్లాస్‌పూర్‌ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి పక్షాల మాయ మాటలు నమొద్దని ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్‌ సహకారంతో బాన్సువాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు బీఆర్‌ఎస్‌ మేనిఫెస్టోను వివరించారు. గన్నారం క్రాస్‌ రోడ్డు పక్కన ఉన్న హోటల్‌లో శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి మిర్చి తిని చాయి తాగారు. కార్యక్రమాల్లో బాన్సువాడ బీఆర్‌ఎస్‌ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్‌ భాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ ఉమ్మడి మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్‌, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీలో నగదు పట్టివేత



కామారెడ్డి క్రైం/ భిక్కనూర్‌: కామారెడ్డి సమీపంలోని టేక్రియాల్‌ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తుండగా కారులో ఒకరి నుంచి రూ.5 లక్షల నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజు పేర్కొన్నా రు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఫ్లయింగ్‌ స్క్వాడ్‌ బృందానికి అప్పగించినట్లు తెలిపారు. భిక్కనూరు సమీపంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఒకరి నుంచి రూ. లక్షాముడు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాయికుమార్‌ తెలిపారు. నగదును టాస్క్‌ఫోర్స్‌ సిబ్బందికి అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి: ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ డైరెక్టర్‌ ఎస్‌. శ్రీనివాస్‌ మంగళవారం తెలిపారు. ఎలక్ట్రీషియన్‌ కోర్సు 30 రోజులు, సీసీ టీవీ రిపేరింగ్‌ 13 రోజులు, సెల్‌ఫోన్‌ రిపేరింగ్‌ 30 రోజులు, కంప్యూటర్‌ అకౌంటింగ్‌ 30 రోజుల శిక్షణ ఉంటుందన్నారు. ఉచిత శిక్షణతో పాటు భోజన సదుపాయం, హాస్టల్‌ వసతి ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందిస్తారని తెలిపారు. నిజామాబాద్‌, కామారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంతం యువత ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 14 నుంచి ఎలక్ట్రీషియన్‌ కోర్సు, 15 నుంచి సీసీటీవీ రిపేరింగ్‌, సెల్‌ఫోన్‌ రిపేర్‌, కంప్యూటర్‌ అకౌంటింగ్‌ కోర్సుల శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్‌ కార్డ్‌, రేషన్‌ కార్డ్‌, పదోతరగతి ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్టు సైజ్‌ ఫొటోలతో డిచ్‌పల్లిలో ఉన్న కార్యాలయంలో సంప్రదించి రిజిస్ట్రేషన్‌ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08461–295428 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బైక్‌లో పాము కలకలం

ఎడపల్లి: మండలంలోని జానకంపేట్‌ గ్రామంలో ఓ బైక్‌లోకి పాము చొరబడింది. ఇది చూసిన స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన బైకును స్టార్ట్‌ చేస్తుండగా సీటు లోపల పాము కనిపించడంతో స్థానికులకు సమాచారం అందించారు. దీంతో వారు పాములు పట్టే వ్యక్తికి సమాచారం అందించడంతో పామును పట్టుకొని అడవిలో వదిలేశారు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

రైస్‌మిల్‌పై దాడి

ఖలీల్‌వాడి: నగరంలోని వెంకటరామయ్య రైస్‌మిల్‌పై దాడిచేసి పీడీఎస్‌ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐలు అజయ్‌బాబు, అంజయ్య మంగళవారం తెలిపారు. సుమారు 54 క్వింటాళ్ల పీడీఎస్‌ బియ్యాన్ని పట్టుకున్నామని వీటి విలువ రూ. 8.50 లక్షలు ఉంటుందన్నారు. బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

క్రైం కార్నర్‌

ఒకరి అదృశ్యం



వర్ని: బోధన్‌ పట్టణానికి చెందిన షేర్ల స్వామి గౌడ్‌ అనే వృద్ధుడు అదృశ్యమైనట్లు ఎస్సై కృష్ణకుమార్‌ మంగళవారం తెలిపారు. పాతవర్ని గ్రామంలో ఈ నెల 2న స్వామి గౌడ్‌ తమ్ముడు మృతి చెందగా దినకర్మకు హాజరై ఇంటికి చేరుకోలేదు. దీంతో బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రూ.2.39 కోట్ల నగదు రిలీజ్‌

సుభాష్‌నగర్‌: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడల్‌ కోడ్‌లో భాగంగా పోలీస్‌, ఎస్‌ఎస్‌టీ, ఎఫ్‌ఎస్‌టీ బృందాలు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాయి. అందులో భాగంగా ఇప్పటివరకు 119 కేసులు నమోదు చేసి రూ.4,44,27,205 ఆధారాలు చూపని నగదు, బంగారాన్ని సీజ్‌ చేశారు. జిల్లా గ్రీవెన్స్‌ కమిటీ విచారణ నిమిత్తం 102 కేసులకు సంబంధించి రూ.2,39,61,458 నగదును రిలీజ్‌ చేశారు. రెండు కేసులకు సంబంధించి రూ.1,04,85,500 నగదును ఆదాయపన్ను శాఖకు అప్పగించారు. మరో నాలుగు కేసులకు సంబంధించి రూ.71,06,310 నగదును ఆదాయ పన్నుశాఖకు సిఫారసు చేశారు. 10 కేసులకు సంబంధించి రూ.22,21,937 నగదుపై విచారణ చేపట్టాల్సి ఉంది.

పెట్రోల్‌ దొంగిలించిన వ్యక్తికి దేహశుద్ధి

కామారెడ్డి టౌన్‌: జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్‌ దొంగిలించిన వ్యక్తిని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి జేపీఎన్‌ రోడ్‌లో సోమవారం రాత్రి పలు ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్‌ను దొంగలిస్తున్న వ్యక్తిని స్థానికులు పట్టుకున్నారు. దేహశుద్ధి చేస్తుండగా పారిపోయాడు. పోలీసులు రాత్రి సమయంలో పికెటింగ్‌ చేయాలని స్థానికులు కోరారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



మోపాల్‌: మండలంలోని న్యాల్‌కల్‌కు చెందిన సాయిరాం (21) చికిత్స పొందుతూ మృతిచెందాడు. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్‌కల్‌కు చెందిన సాయిరాం ఓ హోటల్‌లో వెయిటర్‌గా పని చేస్తున్నాడు. తన నానమ్మ, తాతతో కలిసి టీవీఎస్‌ ఎక్సెల్‌పై ఆదివారం న్యాల్‌కల్‌ నుంచి మల్లారం వైపు వెళ్తున్నాడు. అదేసమయంలో మల్లారం నుంచి న్యాల్‌కల్‌ వైపు అదే గ్రామానికి చెందిన నరేశ్‌, కళ్యాణ్‌ కారులో వస్తున్నారు. ధర్మారం శివారులో ఆటోను ఓవర్‌ టెక్‌ చేయబోయి సాయిరాం కారును ఢీకొన్నాడు. ఈ ఘటనలో సాయిరాం, ఆయన నానమ్మకు తీవ్ర గాయాలు కాగా జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. సాయిరాం తలలో రక్తం గడ్డ కట్టగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఇదిలా ఉండగా మృతుడి కుటుంబీకులు నరేశ్‌, కళ్యాణ్‌ ఇంటి ఎదుట ఆందోళన చేసేందుకు యత్నించారు. సీఐ వెంకట నారాయణ, ఎస్సైలు మహేశ్‌, గంగాధర్‌, గ్రామ పెద్దలు వారిని సముదాయించే ప్రయత్నంచేశారు. పోలీసులు, గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఒప్పించడంతో చివరకు ఆందోళనను విరమించారు. అనంతరం సాయిరాం అంత్యక్రియలు నిర్వహించారు.

అప్పల బాధతో యువకుడి ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

రెంజల్‌: అప్పుల బాధ తట్టుకోలేక ఓ యువకుడు గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కందకుర్తిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై ఉదయ్‌కుమార్‌ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్‌కు చెందిన మదుపతి శివకుమార్‌(23) ఓ ప్రైవేట్‌ షాపింగ్‌మాల్‌లో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఇంటి నుంచి బయలుదేరిన శివకుమార్‌ కందకుర్తి గోదావరి వంతెన వద్దకు వచ్చి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బైక్‌, సెల్‌ఫోన్‌ను వంతెనపై ఉండచంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కుటుంబీకులు సాయంత్రం శివకుమార్‌కు ఫోన్‌ చేయగా పోలీసులు జరిగిన విషయాన్ని వెల్లడించారు. మంగళవారం జాలార్లతో వెతికించగా మృతదేహం లభించిందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా శివకుమార్‌ తాను పనిచేస్తున్న షాపులో కొందరికి అప్పు ఉన్నానని వాటిని తీర్చాలని, ఐ మిస్‌ యు అంటూ చెల్లికి మెసెజ్‌ ద్వారా సమాచారం అందించినట్లు తెలిపారు. మృతుడి తండ్రి రాచప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గోదావరిలో పడి మహిళ..

నవీపేట: మండలంలోని యంచ గోదావరి నదిలో ఓ మహిళ పడి మృతి చెందినట్లు ఎస్సై యాదగిరి గౌడ్‌ మంగళవారం తెలిపారు. వర్ని మండలంలోని ఉమ్మపూర్‌ గ్రామానికి చెందిన మూగ, చెవిటి ఉన్న సట్టి గంగామణి (38) తండ్రి గంగబోయి, సోదరి శివవ్వతో కలిసి సోమవారం బాసరలోని సరస్వతీ దేవి ఆలయానికి వచ్చారు. గోదావరిలో స్నానం చేస్తానని వెళ్లిన గంగామణి తిరిగి రాలేదు. పరిసర ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ దొరకలేదు. మంగళవారం ఉదయం యంచ శివారులోని గోదావరి నదిలో గంగామణి మృతదేహం లభ్యమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కామారెడ్డి క్రైం: ప్రమాదవశాత్తు లారీ కింద పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌ ప్రాంతంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. దేవునిపల్లి గ్రామానికి చెందిన మీసాల నితిన్‌(21) డిగ్రీ పూర్తి చేసి ఓ రియల్‌ ఎస్టేట్‌ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు. స్కూటీపై నిజామాబాద్‌ రోడ్డు వైపు వెళ్తుండగా రాంగ్‌ రూట్లో వచ్చిన మరో బైక్‌ ఢీకొన్నది.

ఈ క్రమంలో పక్కనుంచి వెళ్తున్న ధాన్యం లారీ వెనక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భార్యపై హత్యాయత్నం

డిచ్‌పల్లి: బీబీపూర్‌ తండాలో బానోత్‌ సరోజపై భర్త బానోత్‌ రాజు కత్తితో దాడి చేసినట్లు ఎస్సై మహేశ్‌ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బగ్గీబాయి, గణపతిల పెద్ద కుమార్తె సరోజను ఇందల్వాయి మండలం గండితండాకు చెందిన బానోత్‌ రాజుకు ఇచ్చి పెళ్లిచేశారు. భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో ఆరు నెలలుగా సరోజ తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఎన్నిసార్లు పిలిచినా భార్య ఇంటికి రాకపోవడంతో భర్త ఆమెపై కోపం పెంచుకున్నాడు. సోమవారం రాత్రి ఇంట్లో చొరబడి సరోజపై కత్తితో దాడి చేసి చంపడానికి యత్నించాడు. తీవ్రంగా గాయపడ్డ సరోజను తండా వాసులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సరోజ తల్లి బగ్గీబాయి ఫిర్యాదు మేరకు రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

అంబంలో చోరీ

రుద్రూర్‌: మండలంలోని అంబం (ఆర్‌) గ్రామంలో రెండిండ్లలో చోరీ జరిగినట్లు ఎస్సై నీరేశ్‌ మంగళవారం తెలిపారు. గ్రామానికి చెందిన చిన్న సాయిలు తన ఇంటికి తాళం వేసి వేరు గ్రామానికి వెళ్లారు. మంగళవారం వచ్చి చూసే సరికి చోరీ జరిగినట్లు గుర్తించారు. రెండు తులాల బంగారం, రూ.60వేల నగదు దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. గ్రామంలోని మరో ఇంట్లో దుండగులు రూ. ఏడు వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో..

ఎడపల్లి: మండల కేంద్రంలోనిపెద్దమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం చోరీ జరిగింది. ఆలయంలోని హుండీని దుండగులు పగులగొట్టి నగదును దొంగిలించినట్లు ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం పేర్కొన్నారు.

మొబైల్‌ షాపులో..

రుద్రూర్‌: సులేమాన్‌నగర్‌ గ్రామంలో ఉన్న మొబైల్‌ షాపులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. దుకాణం వెనుక భాగంలో రేకును దుండగులు కోసి దొంగతనానికి పాల్పడ్డారు. షాపులో ఉన్న 17 మొబైల్స్‌ ఎత్తు కెళ్లినట్లు పోలీసులు తెలిపారు. దొంగను పట్టుకుని ఫోన్లను రికవరీ చేయాలని బాధితుడు కోరాడు.

వర్నిలో ద్విచక్ర వాహనం..

వర్ని: మండల కేంద్రంలో ఇంటి ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం తెల్లవారుజామున దొంగిలించినట్లు బాధితుడు పేర్కొన్నాడు. సోమవారం రాత్రి ఇంటిముందు పార్క్‌ చేసిన తన బైక్‌ కనిపించలేదని తెలిపాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఇటీవల వర్ని పీఎస్‌ పరిధిలో ద్విచక్ర వాహనాలు, దొంగతనాలు ఎక్కువ అయ్యాయని పోలీసులు గస్తీ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

కామారెడ్డి క్రైం: మున్సిపల్‌ పరిధిలోని దేవునిపల్లి అంబేద్కర్‌ విగ్రహం ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో ఓ వ్యక్తి చోరీకి యత్నించాడు. ఈ ఘటన మంగళవారం వేకువజామున చోటు చేసుకుంది. ముసుగు ధరించి లోపలికి వచ్చిన ఓ వక్తి ఏటీఎంను పగులగొట్టి నగదును బయటకు తీసేందుకు విఫలయత్నం చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. దేవునిపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నిందితుడిని మండలంలోని గర్గుల్‌ గ్రామానికి చెందిన చిట్టాపురం నరేశ్‌గా గుర్తించారు.

సాక్షి బిజినెస్
బుధవారం
8-11-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
16	5
64,942	19,407

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	13,615	△	93
డోజోన్స్	34,141	△	45
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,410	▽	8
డాక్స్	15,153	△	17
షాంఘై	3,057	▽	1
నికాయ్	32,708	▽	448

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో — ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	60,579	▽	474
బంగారం (99.5 స్వచ్ఛత)	60,336	▽	472
వెండి (కిలో)	72,705	▽	1,332

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.48	84.15
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	99.99	103.36
€	యూరో	ఒకటి	87.01	90.10
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	54.58	56.26
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	52.53	54.84
S$	సింగపూర్ డాలర్	ఒకటి	60.20	62.14
SAR	సౌదీ రియాల్	ఇరవైపదికి	21.19	22.82
UAE D	యూఏఈ దిర్హామ్	ఇరవైపదికి	21.65	23.49
¥	చైనా యువాన్	ఇరవైపదికి	10.29	12.38

వుయ్‌వర్క్ దివాలా!

- వ్యాపార పునర్‌వ్యవస్థీకరణపై దృష్టి
- లీజుల క్రమబద్ధీకరణకు కసరత్తు



న్యూయార్క్: ఆఫీస్ స్పేస్ విభాగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన అంతర్జాతీయ దిగ్గజం వుయ్‌వర్క్ దివాలా ప్రకటించింది. వ్యాపారాన్ని యథా ప్రకారం కొనసాగిస్తూ, కార్యకలాపాలను పునర్ వ్యవస్థీకరించుకునే దిశగా అమెరికాలో చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలు చేసింది. వ్యాపార పునర్నిర్మాణ ప్రక్రియ ప్రారంభించినట్లు కంపెనీ తెలిపింది. కమర్షియల్ ఆఫీస్ లీజుల పోర్ట్‌ఫోలియోను మరింత క్రమబద్ధీకరించుకోనున్నట్లు పేర్కొంది. రుణభారాన్ని గణనీయంగా తగ్గించుకునే దిశగా పునర్‌వ్యవస్థీకరణ విషయంలో తోడ్పాటు అందించేలా సంబంధిత వాటాదారులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. అమెరికా, కెనడా వెలుపలి దేశాల్లోని తమ కార్యకలాపాలపై ఈ పరిణామ ప్రభావం ఉండబోదని వుయ్‌వర్క్ వివరించింది. సమస్యలను పరిష్కరించుకుని, వ్యాపారాన్ని మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగడంపై దృష్టి పెడుతున్నట్లు సంస్థ సీఈవో డేవిడ్ టోలీ ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ ఈ ఏడాది ప్రథమార్ధంలో 696 మిలియన్ డాలర్ల నష్టం నమోదు చేసింది. జూన్ 30 నాటికి వుయ్‌వర్క్‌కు 39 దేశాల్లో 777 చోట్ల కార్యకలాపాలు ఉన్నాయి.

అప్పట్లో 50 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్ ..

గతంలో దాదాపు 50 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్‌తో వెలుగొందిన వుయ్‌వర్క్ దివాలా తీయడానికి అనేక కారణాలు ఉన్నాయి. అతి దూకుడుగా విస్తరించడం, వ్యవస్థాపకుడు ఆడమ్ న్యూమాన్ పోకడలు మొదలైనవి ఇందుకు దారితీశాయి. వాస్తవానికి కొన్నాళ్ల క్రితం నుంచే దివాలా సంకేతాలు కనిపించడం మొదలైంది. 2019లో తొలి పబ్లిక్ ఇష్యూ ప్రయత్నం ఘోరంగా విఫలం కాగా ఆ తర్వాత 2021లో ఐపీవోకి వచ్చినా వేల్యుయేషన్ అనేక రెట్లు తగ్గి 9 బిలియన్ డాలర్లకు పడిపోయింది. అంతకన్నా ముందే కంపెనీ, వ్యవస్థాపకుడి పనితీరుపై ఇన్వెస్టర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో.. న్యూమాన్ ఉద్వాసనకు గురయ్యారు. సంస్థలో మెజారిటీ వాటాలు తీసుకున్న జపాన్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంక్.. కంపెనీని నిలబెట్టేందుకు ప్రయత్నించింది. నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడం, ఆదాయాన్ని పెంచుకోవడం వంటి ప్రయత్నాలు జరిగినా పెద్దగా ఫలితం లేకపోయింది. వ్యాపారాన్ని కొనసాగించే సామర్థ్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయంటూ వుయ్‌వర్క్ ఆగస్టులోనే వెల్లడించింది. ఆ తర్వాత లీజులన్నింటినీ పునఃసమీక్షించుకునే యోచనలో ఉన్నట్లు సెప్టెంబర్‌లో ప్రకటించింది. నష్టాల్లో ఉన్న లొకేషన్ల నుంచి వైదొలగనున్నట్లు తెలిపింది.

భారత్‌లో ప్రభావం ఉండదు..

వుయ్‌వర్క్ గ్లోబల్ దివాలా ప్రభావం భారత విభాగంపై ఉండదని వుయ్‌వర్క్ ఇండియా సీఈవో కరణ్ విర్వాణి స్పష్టం చేశారు. దివాలా ప్రక్రియలో భారత వ్యాపారం భాగంగా లేదని తెలిపారు. వుయ్‌వర్క్ ఇండియాలో రియల్ ఎస్టేట్ సంస్థ ఎంబసీ గ్రూప్‌నకు 73 శాతం, వుయ్‌వర్క్ గ్లోబల్‌కు 27 శాతం వాటాలు ఉన్నాయి. భారత్‌లో ఏడు నగరాల్లో వుయ్‌వర్క్ ఇండియాకు 50 కేంద్రాలు ఉన్నాయి. 2021 జూన్‌లో వుయ్‌వర్క్ ఇండియాలో వుయ్‌వర్క్ గ్లోబల్ 100 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసింది.

స్వల్పంగా పెరిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రుణ రేటు



ముంబై: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కొన్ని కాలపరిమితుల రుణాలపై వడ్డీ రేటును స్వల్పంగా 0.05 శాతం (ఐదు బేసిస్ పాయింట్లు) పెంచింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గడచిన ఐదు ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షల్లోనూ రెపో రేటు (బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు– ప్రస్తుతం 6.5%) పెంపుపై ఎటువంటి నిర్ణయం తీసుకోనప్పటికీ, హెచ్‌డీఎఫ్‌సీ తాజా రేటు పెంపు నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, ఓవర్‌నైట్ ఎంసీఎల్‌ఆర్ 8.65 శాతానికి పెరిగింది. మూడేళ్ల ఎంసీఎల్‌ఆర్ 9.30 శాతానికి ఎగసింది. కాగా, సాధారణంగా అధిక రుణాలకు ప్రాతిపదిక అయిన ఏడాది రుణ రేటు మాత్రం 9.20 శాతం వద్ద స్థిరంగా ఉంది.

హైదరాబాద్‌లో రిలయన్స్ స్వదేశ్




హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రిటైల్ రంగ దిగ్గజం రిలయన్స్ రిటైల్ 'స్వదేశ్' తొలి ఔట్‌లెట్‌ను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసింది. రిలయన్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్‌పర్సన్ నీతా అంబానీ చేతుల మీదుగా నేడు (బుధవారం) ఈ స్టోర్ ప్రారంభం కానుంది. సుమారు 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది కొలువుదీరింది. చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఫర్నిచర్, బొమ్మలు, ఆభరణాలు, గృహాలంకరణ వస్తువులు, పెయింటింగ్స్, యాక్సెసరీస్‌తోపాటు వ్యవసాయ ఉత్పత్తులను ఇక్కడ విక్రయిస్తారు. దేశవ్యాప్తంగా చేతి వృత్తుల కళాకారులకు చెందిన గుర్తింపు ఉన్న సంఘాల నుంచి నేరుగా వీటిని సేకరిస్తారు. రూ.6 లక్షలకుపైగా ధర పలికే వస్తువులనూ విక్రయిస్తారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

08-11-2023	
విశాఖ	530-00
చిత్తూరు	593-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	525-00
విజయవాడ	525-00
రిటైల్ ధర (డజను)	72.00
07-11-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	515-00
వరంగల్	517-00
రిటైల్ ధర	5.75

పవర్ గ్రిడ్ లాభం అప్

క్యూ2లో రూ. 3,781 కోట్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం పవర్ గ్రిడ్ కార్ప్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24) రెండో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జూలై-సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 4 శాతం వృద్ధితో రూ. 3,781 కోట్లను అధిగమించింది. గతేడాది(2022-23) ఇదే కాలంలో రూ. 3,650 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 11,349 కోట్ల నుంచి రూ. 11,530 కోట్లకు ఎగసింది. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ. 4 చొప్పున మధ్యంతర డివిడెండును ప్రకటించింది. డిసెంబర్ 6కల్లా చెల్లించనుంది.

ఫలితాల నేపథ్యంలో పవర్ గ్రిడ్ షేరు ఎన్‌ఎస్‌ఈలో దాదాపు యథాతథంగా రూ. 208 వద్ద ముగిసింది.

జోయాలుక్కాస్ దీపావళి క్యాష్‌బ్యాక్ ఆఫర్లు



హైదరాబాద్: దీపావళి సందర్భంగా జోయాలుక్కాస్ క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ప్రకటించింది. రూ.50,000 విలువైన డైమండ్, అన్ కట్ డైమండ్స్-ప్రెషస్ జ్యువెలరీ కొనుగోలుపై రూ.2 వేల విలువైన క్యాష్‌బ్యాక్ గిఫ్ట్ వోచర్ పొందవచ్చు. అలాగే రూ.50 వేల విలువైన బంగారం ఆభరణాల కొనుగోలుపై రూ.1000 విలువైన క్యాష్‌బ్యాక్ గిఫ్ట్ వోచర్, రూ.10వేల విలువైన వెండి ఆభరణాలపై రూ.500 విలువైన గిఫ్ట్ వోచర్లు అందిస్తుంది. అడ్వాన్స్ బుకింగ్ స్కీమ్‌తో షాపింగ్ చేసే కస్టమర్లు ప్రోత్సాహక బహుమతి పొందొచ్చు. ఇప్పటికే ప్రారంభమైన ఆఫర్లు నవంబర్ 12 వరకు అమలులో ఉంటాయి. క్యాష్‌బ్యాక్ రూపంలో కస్టమర్లకు మేమిచ్చే బహుమతులు వారి దీపావళిని మరింత శోభాయమానం చేస్తాయని సంస్థ ఎండీ జాయ్ అలుక్కాస్ తెలిపారు.

3 రోజుల లాభాలకు బ్రేక్

- స్వల్ప నష్టాల ముగింపు
- విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాల ప్రభావం




ముంబై: దేశీయ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు కొనసాగడంతో స్టాక్ సూచీల 3 రోజుల వరుస లాభాలకు మంగళవారం బ్రేక్ పడింది. ఆసియా, యూరప్ మార్కెట్లలో నెలకొన్న బలహీన సంకేతాలు సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. ఛత్తీస్‌గఢ్, మిజోరం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ట్రేడర్లు ఆచితూచి వ్యవహరించారు. ట్రేడింగ్‌లో 383 పాయింట్ల రేంజ్‌లో కదలాడిన సెన్సెక్స్ చివరికి 16 పాయింట్ల స్వల్ప నష్టంతో 64,942 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 94 పాయింట్ల పరిధిలో కదలాడింది. ఆఖరికి ఐదు పాయింట్ల నష్టంతో 19,407 వద్ద నిలిచింది. చైనా అక్టోబర్ ఎగుమతులు భారీగా క్షీణించినట్లు డేటా వెల్లడికావడంతో ఆసియాలో ఒక్క తైవాన్ తప్ప మిగిలిన అన్ని దేశాల స్టాక్ సూచీలు 2% నష్టపోయాయి. కార్పొరేట్ క్యూ3 ఆర్థిక ఫలితాల ప్రకటన, ఇంధన షేర్ల పతనంతో యూరప్ మార్కెట్లు ఒకశాతం మేర పతనమయ్యాయి.

- హోనాసా కన్జూమర్ లిస్టింగ్ పర్వాలేదనిపించింది. బీఎస్‌ఈలో ఇష్యూ ధర(రూ.324) వద్దే లిస్టయ్యింది. చివరికి 4% లాభంతో రూ.337 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.10,848 కోట్లుగా నమోదైంది.
- ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఐపీఓ చివరిరోజు నాటికి 73.15 రెట్లు సబ్‌స్క్రయిబ్ అయ్యింది. 5.77 కోట్ల ఈక్విటీలను జారీ చేయగా 422 కోట్ల ఈక్విటీలకు బిడ్లు దాఖలయ్యాయి. క్యూఐబీ కోటా 173.52 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల కోటా 84.37 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 16.97 రెట్లు సబ్‌స్క్రయిబ్ అయ్యాయి.

బ్యాంకింగ్‌కు ప్రత్యామ్నాయంగా ఫిన్‌టెక్

'ఆర్‌బీఐ' నివేదిక



ముంబై: సమీప భవిష్యత్తులో సాంప్రదాయ బ్యాంకింగ్‌కు ఫిన్‌టెక్ రంగం ప్రత్యామ్నాయంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ ఫైనాన్షియల్ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ (కెఫ్రాల్) ఒక నివేదికలో పేర్కొంది. డిజిటలీకరణ వృద్ధికి, ఆర్థిక స్థిరత్వ సాధనకు ఎప్పటికప్పుడు తగు విధంగా మల్చుకోగలిగే నియంత్రణ విధానాలు అవసరమని తెలిపింది. ఇండియా ఫైనాన్స్ రిపోర్ట్ 2023 పేరిట కెఫ్రాల్ రూపొందించిన తొలి ప్రచురణను రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం విడుదల చేశారు. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు 2011లో కెఫ్రాల్‌ను లాభాపేక్ష రహిత సంస్థగా ఆర్‌బీఐ ఏర్పాటు చేసింది. దేశీయంగా బ్యాంకిగేతర ఆర్థిక రంగ స్థితిగతులను అర్థం చేసుకోవడంలో నియంత్రణ సంస్థలు, విధాన నిర్ణేతలు సహా సంబంధిత వర్గాలకు సహాయకరంగా ఉండే అంశాలను తాజా నివేదికలో పొందుపర్చారు. దేశీ సాంకేతిక తోడ్పాటుతో భారత్‌లో డిజిటలీకరణ వేగవంతమవుతోందని, డిజిటల్ రుణాలు.. ముఖ్యంగా ఫిన్‌టెక్ రుణాలు గణనీయంగా పెరిగాయని నివేదిక పేర్కొంది.

మ్యాక్సివిజన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ధోని



చెన్నై: కంటి సంరక్షణ సేవల సంస్థ మ్యాక్సివిజన్‌సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ తాజాగా క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనిని తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. అన్ని వర్గాలకు చిరపరిచితమైన ధోని వంటి దిగ్గజంతో జత కట్టడమనేది.. క్రమం తప్పకుండా కంటి చెకప్‌లు చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంచడానికి దోహదపడగలదని సంస్థ సీఎండీ జీఎస్‌కే వేలు తెలిపారు. చౌకగా కంటి సంరక్షణ సేవలను అందరికీ అందుబాటులోకి తేవాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. తమ నెట్‌వర్క్‌లోని 40కిపైగా ఆస్పత్రుల్లో నిత్యం వేల కొద్దీ పేషెంట్లకు సర్వీసులు అందిస్తున్నామని సంస్థ సీఈవో సుధీర్ వీఎస్ తెలిపారు.

భవిత

ప్రభుత్వ ఉద్యోగాల సమగ్ర సమాచారం జాబ్ పాయింట్ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

విద్యార్థులకు సాక్షి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో..'చిల్డ్రన్స్ డే' పోటీలు
1. Quiz on India's Freedom Movement 2. Photo Contest
పూర్తి వివరాలకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోండి.

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

జాబ్ పాయింట్

ఎన్ఐఆర్‌డీపీఆర్, హైదరాబాద్‌లో యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్.. ఒప్పంద ప్రాతిపదికన యంగ్ ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
» **అర్హత:** పీజీ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. ఎంబీఏ(హెచ్ఆర్) చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. వయసు: 30 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** నెలకు రూ.32,000.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 12.11.2023
» **వెబ్‌సైట్:** www.nirdpr.in

పీజీసీఐఎల్, న్యూఢిల్లీలో 10 ఆఫీసర్ ట్రైనీ(లా) పోస్టులు

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(పీజీసీఐఎల్).. క్లాట్ 2024 స్కోరు ద్వారా ఆఫీసర్ ట్రైనీ(లా) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
» **అర్హత:** 60 శాతం మార్కులతో ఎల్ఎల్‌బీ లేదా ఇంటిగ్రేటెడ్ లా/ఎల్ఎల్‌బీ కోర్సు ఉత్తీర్ణతతో పాటు క్లాట్-2024 స్కోరు సాధించి ఉండాలి.
» **వయసు:** 29.11.2023 నాటికి 28 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** క్లాట్-2024 స్కోర్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 09.11.2023.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 29.11.2023
» **వెబ్‌సైట్:** www.powergrid.in

అల్లూరి సీతారామరాజు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖలో 13 ఉద్యోగాలు

అల్లూరి సీతారామరాజు జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం.. ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 13
» **పోస్టుల వివరాలు:** జిల్లా కోఆర్డినేటర్-1, జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్-1, బ్లాక్ కోఆర్డినేటర్-11.
» **అర్హత:** సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి
» **వేతనం:** నెలకు జిల్లా కోఆర్డినేటర్‌కు రూ.30,000. జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్‌కు రూ. 18,000. బ్లాక్ కోఆర్డినేటర్‌కు రూ.20,000
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, బాలసదన్ పక్కన, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా చిరునామకు పంపించాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 10.11.2023.
» **వెబ్‌సైట్:** allurisitharamaraju.ap.gov.in

బెల్ బెంగళూరులో 16 ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టులు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, బెంగళూరు కాంప్లెక్స్.. ఒప్పంద ప్రాతిపదికన ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 16
» **అర్హత:** బీఈ, బీటెక్(ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ /ఎలక్ట్రానిక్స్ /టెలికమ్యూనికేషన్/కమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ /ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇన్‌స్ట్రుమెంటేషన్).
» **వేతనం:** నెలకు రూ.40,000 నుంచి రూ.55,000 వరకు ఉంటుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 18.11.2023
» **వెబ్‌సైట్:** www.belindia.in

నంద్యాల జిల్లా మహిళా,శిశు సంక్షేమ, సాధికారత కార్యాలయంలో 23 పోస్టులు

నంద్యాల జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం.. ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 23
» **పోస్టుల వివరాలు:** జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్-01, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇన్‌స్టిట్యూషనల్ కేర్-01, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కేర్-01, లీగల్ కమ్ ప్రొటెక్షన్ ఆఫీసర్-01, కౌన్సిలర్-01, సోషల్ వర్కర్-02, అకౌంటెంట్-01, డేటా అనలిస్ట్-01, అసిస్టెంట్ కమ్ డేటాఎంట్రీ ఆపరేటర్-01, అవుట్‌రీచ్ వర్కర్స్-02, మేనేజర్/కోఆర్డినేటర్(మహిళలు)-01, సోషల్ వర్కర్ కమ్-ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేటర్(మహిళలు)-01, నర్సు(మహిళలు)-01, డాక్టర్(పార్ట్‌టైమ్)-01, ఆయా(మహిళలు)-06, చౌకీదార్(మహిళలు)-01.
» **అర్హత:** సంబంధిత విభాగంలో డిప్లొమా, ఇంటర్,డిగ్రీ,పీజీ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 42 ఏళ్లు మించకూడదు.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, బొమ్మలసత్రం, నంద్యాల చిరునామకు పంపించాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 10.11.2023.
» **వెబ్‌సైట్:** nandyal.ap.gov.in

ఐఐఎంల్లో.. సమ్మర్ ప్లేస్‌మెంట్స్ హవా!

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్.. సంక్షిప్తంగా ఐఐఎం! మేనేజ్‌మెంట్ విద్యలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ.. విద్యార్థులకు నిత్యనూతన నైపుణ్యాలు అందించడంలో.. ముందుండే ఇన్‌స్టిట్యూట్స్!! వీటిలో కోర్సులు పూర్తి చేసుకుంటే.. కార్పొరేట్ సంస్థల రెడ్ కార్పెట్ స్వాగతం ఖాయం అనే అభిప్రాయం! ఐఐఎంల్లో ఇటీవల సమ్మర్ ప్లేస్‌మెంట్ ప్రక్రియ మొదలైంది! పలు సంస్థలు భారీ స్టయిఫండ్‌తో ఎస్‌పీఓలు ఖరారు చేస్తున్నాయి! ఈ నేపథ్యంలో.. ఐఐఎంల్లో సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్ తాజా ట్రెండ్స్, అవకాశాలు కల్పిస్తున్న రంగాలు, స్టయిఫెండ్స్ తదితర వివరాలు..

» ఐఐఎంలలో మొదలైన ఎస్‌పీఓ ప్రక్రియ
» పలు ఇన్‌స్టిట్యూట్స్‌లో వందశాతం ఆఫర్లు
» సగటున రూ.2 లక్షల స్టయిఫండ్



ఎంబీఏ స్పెషల్

కార్పొరేట్ సంస్థలకు ఐఐఎం విద్యార్థులు హాట్ కేక్స్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయా కంపెనీలకు అవసరమైన నిర్వహణ నైపుణ్యాలు ఐఐఎంల విద్యార్థుల్లో ఉంటాయని భావించడమే ఇందుకు నిదర్శనం. తాజాగా ఐఐఎంలలో కొనసాగుతున్న ఎస్‌పీఓ ప్రక్రియ, అందిస్తున్న ఆఫర్లే ఇందుకు నిదర్శనం అంటున్నారు నిపుణులు.

సమ్మర్ ప్లేస్‌మెంట్స్‌గా

ఐఐఎం పీజీ ప్రోగ్రామ్‌ల్లో చేరిన విద్యార్థులు మొదటి సంవత్సరం పూర్తయ్యాక లభించే సెలవు రోజుల్లో సమ్మర్ ప్లేస్‌మెంట్స్ చేస్తారు. అంతకు ముందు కంపెనీలు విద్యార్థులను ఇంటర్న్ ట్రైనీగా ఎంపిక చేసేందుకు ప్రత్యేక ప్రక్రియ నిర్వహిస్తారు. ఈ సమ్మర్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో నెగ్గిన విద్యార్థులకు సంస్థలు రెండు వారాల వ్యవధిలో ఇంటర్న్ ట్రైనీగా విధులు నిర్వహించడానికి అవకాశం కల్పిస్తాయి. ఇలా ఇంటర్న్ ట్రైనీగా ఎంపికైన వారికి స్టయిపండ్ పేరుతో ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా అందిస్తాయి. ఇది రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఉంటుంది.

అందరికీ ఆఫర్స్

- 2023-25 బ్యాచ్ విద్యార్థులకు సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్ వెల్లువెత్తున్నాయి.
- ఐఐఎం-లక్నోలో మొత్తం 576 మంది విద్యార్థులకు సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్ లభించాయి. వీరికి సగటు స్టయిఫండ్ నెలకు రూ 1.31 లక్షలుగా, గరిష్ఠ స్టయిఫండ్ రూ.3.5 లక్షలుగా నిలవడం గమనార్హం.
- ఐఐఎం-కోల్‌కతలో.. 466 మంది విద్యార్థులకుగాను అందరికీ సమ్మర్ ప్లేస్‌మెంట్స్ లభించడం విశేషం. వీరికి సగటు స్టయిఫండ్ రూ.1.65 లక్షలుగా, గరిష్ఠ స్టయిఫండ్ రూ.3.75 లక్షలుగా ఉంది.
- ఐఐఎం-నాగపూర్‌లోనూ నూటికి నూరు శాతం విద్యార్థులకు సమ్మర్ ప్లేస్‌మెంట్స్ లభించాయి. సగటు స్టయిఫండ్ రూ.79 వేలుగా ఉంది.

కొనసాగుతున్న ప్రక్రియ

దేశంలోని ఇతర ఐఐఎంలలోనూ ప్రస్తుతం సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్ ప్రక్రియ కొనసాగుతోంది. ఐఐఎం-అహ్మదాబాద్, బెంగళూరు తదితర క్యాంపస్‌లలో ఈ నెల రెండో వారంలోపు ఈ ప్రక్రియ పూర్తవనుంది. ఇప్పటి వరకు లభించిన సమాచారం ప్రకారం-ఇతర ఐఐఎంలలోనూ సమ్మర్ ప్లేస్‌మెంట్స్ దాదాపు వంద శాతం లభించే సంకేతాలున్నాయని ఆయా క్యాంపస్ ప్లేస్‌మెంట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

బీఎఫ్ఎస్ఐ, కన్సల్టింగ్, ఫైనాన్స్

- ఐఐఎంలు, ఇతర బి-స్కూల్స్‌లో సమ్మర్ ప్లేస్‌మెంట్స్‌లో ఈ ఏడాది కన్సల్టింగ్, ఫైనాన్స్ రంగాల హవా కనిపించింది. ఇప్పటి వరకు అన్ని బి-స్కూల్స్‌లో దాదాపు 40 శాతం మేర సమ్మర్ ప్లేస్‌మెంట్స్.. కన్సల్టింగ్, ఫైనాన్స్ రంగాలకు చెందిన సంస్థల నుంచే ఉన్నాయి. బీసీజీ, బెయిన్ అండ్ కో, యాక్సెంచర్ స్ట్రాటజీ, పీడబ్ల్యూసీ, డెలాయిట్, కేపీఎంజీ, సినర్జీ కన్సల్టింగ్ కంపెనీలు టాప్ రిక్రూటర్స్‌గా నిలిచాయి.
- కన్సల్టింగ్, ఫైనాన్స్ రంగాల తర్వాత ఐటీ, ఈ-కామర్స్ సంస్థలు టాప్ రిక్రూటర్స్‌గా ఉన్నాయి. ఈ రంగాల్లో డేటా మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, మార్కెటింగ్ విభాగాల్లో ఇంటర్న్‌షిప్ చేసే విధంగా ఆఫర్లు లభించాయి. అదే విధంగా గూగుల్, ఫేస్‌బుక్ సంస్థలు కూడా ఎస్‌పీఓ ఆఫర్లు కల్పించాయి.

సేల్స్, అండ్ మార్కెటింగ్‌లోనూ

సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రొఫైల్స్‌లోనూ ఈ ఏడాది సమ్మర్ ప్లేస్‌మెంట్స్ జోరు కొనసాగింది. ముఖ్యంగా ప్రొడక్ట్ రీసెర్చ్, మార్కెట్ అనాలిసిస్ విభాగాల్లో విధులు నిర్వర్తించే విధంగా ఈ ఆఫర్స్ లభించాయి. అదే సమయంలో జనరల్ మేనేజ్‌మెంట్ విభాగంలోనూ సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్ ఖరారయ్యాయి. పలు సంస్థలు ఈ విభాగాల్లో విద్యార్థులను నియమించుకునే క్రమంలో విశ్లేషణాత్మక దృక్పథం, మార్కెట్ పరిస్థితులపై వారికున్న అవగాహనను క్షుణ్నంగా పరిశీలించి ఆఫర్స్ ఇచ్చినట్లు ఐఐఎంల వర్గాలు పేర్కొన్నాయి.

ఈ ప్రొఫైల్స్‌లో అధికంగా

సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్‌లో ఎక్కువగా డేటా మేనేజ్‌మెంట్; ఫైనాన్స్ మేనేజ్‌మెంట్; జనరల్ అడ్మినిస్ట్రేషన్; సేల్స్ అండ్ మార్కెటింగ్; డేటా అనలిటిక్స్; బిజినెస్ స్ట్రాటజీస్ ప్రొఫైల్స్ ముందంజలో ఉంటున్నాయి.

ఎందుకంత క్రేజ్

సమ్మర్ ప్లేస్‌మెంట్స్ పేరిట కంపెనీలు ఐఐఎంల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఆఫర్స్, రూ.లక్షల్లో స్టయిపండ్ ఇవ్వడానికి కారణం ఏంటి? అంటే వినిపిస్తున్న సమాధానం.. ఈ ఇన్‌స్టిట్యూట్‌ల విద్యార్థులకు రియల్ టైమ్ నైపుణ్యాలు, అప్‌డేటెడ్ నాలెడ్జ్ ఉంటుందని ఆయా సంస్థలు భావించడమేనన అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇక్కడ బోధన విధానాలు అత్యున్నత స్థాయిలో ఉంటాయి. విద్యార్థులను కార్పొరేట్ లీడర్లుగా తీర్చిదిద్దే విధంగా కరిక్యులం ఉంటుంది. అందుకే ఈ ఇన్‌స్టిట్యూట్స్ నుంచి ఇంటర్న్ ట్రైనీలను నియమించుకునేందుకు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొంటున్నారు.

పూర్తిస్థాయి కొలువుకు మార్గం

సమ్మర్ ప్లేస్‌మెంట్స్ ట్రైనింగ్ సమయంలో విద్యార్థులు చూపే పనితీరు ఆయా సంస్థల్లో పూర్తి స్థాయి కొలువుకు మార్గంగా నిలుస్తుంది. ఎస్‌పీఓ దక్కించుకున్న అభ్యర్థులు ట్రైనీగా ప్రతిభ చూపితే.. అదే సంస్థలో శాశ్వత నియామకం సొంతం చేసుకునే అవకాశం కూడా ఉంది. ఇంటర్న్‌షిప్ చేసిన సమయంలో తమకు కేటాయించిన విధులు, విభాగాల్లో తమ సామర్థ్యాలను, నైపుణ్యాలను ప్రదర్శించిన వారికి కంపెనీలు ముందుగానే ఆఫర్స్ ఖరారు చేస్తున్నాయి. ఇలాంటి అభ్యర్థులకు ద్వితీయ సంవత్సరం చివర్లో నిర్వహించే ఫైనల్ ప్లేస్‌మెంట్స్ ప్రక్రియల్లో పాల్గొనకుండానే ఫైనల్ ఆఫర్ లభిస్తుంది.

ఫైనల్ ప్లేస్‌మెంట్స్

ప్రస్తుతం సమ్మర్ ప్లేస్‌మెంట్ ట్రెండ్స్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. ఫైనల్ ప్లేస్‌మెంట్ ప్రక్రియ కూడా ఆశాజనకంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సంస్థల వ్యాపారాలు పుంజుకుంటున్నాయని, అవి తమ కార్యకలాపాలు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని క్యాంపస్ ప్లేస్‌మెంట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అందుకు అవసరమైన స్కిల్స్ ఉన్న వారిని నియమించుకునేందుకు ప్లేస్‌మెంట్స్‌కు వస్తున్నాయని చెబుతున్నారు.

ఇతర బి-స్కూల్స్‌లోనూ

ఐఐఎంలతోపాటు దేశంలోని ఇతర ప్రముఖ బి-స్కూల్స్‌లోనూ ఈ ఏడాది సమ్మర్ ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ ఆశాజనకంగా ఉండనున్నాయి. అలాగే మరో ప్రముఖ బీస్కూల్ ఎక్స్ఎల్ఆర్ఐ-జెంషెడ్‌పూర్‌లోనూ వంద శాతం ఇంటర్న్‌షిప్ ఆఫర్లు లభించాయి. అంతేకాకుండా రెండు నెలల వ్యవధికి ఇచ్చే స్టయిపండ్ కూడా గరిష్ఠంగా రూ.3.5 లక్షలుగా నమోదవడం విశేషం. అదే విధంగా ఢిల్లీ యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలోనూ ఎంబీఏ విద్యార్థులకు బెస్ట్ ఆఫర్లు లభిస్తాయని భావిస్తున్నారు.